# కరీంనగర్ వార్త



శనివారం 12, నవంబర్ 2022 | 16 పేజీలు


## అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



16లో...

## బ్లాక్ మెయిలర్స్ కాసుల కోసం

# కక్కుర్తి



ప్రభుత్వ ఉద్యోగులే టార్గెట్

వీరి వెనుక ఉన్నది ఎవరు..?

ప్రొహిబిటెడ్ భూములు రిజిస్ట్రేషన్ చెయ్యాలని తహశీల్దార్లపై ఒత్తిడి

మాట వినకుంటే ఉన్నతాధికారులకు కంప్లైంట్స్, ధర్నాలు

ప్రభుత్వ ఉద్యోగులపై బురద చల్లడమే పనిగా పెట్టుకుంటారు

పార్టీ లీడర్లు అంటూ నలుగురిని వెంట వేసుకుంటూ తిరుగుతారు

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** సాధారణంగా ఇసుక మాఫియా, సెటిల్ మాఫియా ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. అంతే కాదండోయే ఇక్కడ మరో మాఫియా తయారైంది అదే బ్లాక్ మెయిల్ మాఫియా. ఎక్కడ ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు వారిని ఎలా కాసుల కోసం బ్లాక్ మెయిల్ చేయ్యాలనే పనిగా పెట్టుకొని ఏదో పార్టీలో ఉండి నలుగురిని వెంట వేసుకొని తిరుగుతుంటారు. పార్టీలు ఏదైనా సాధారణంగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తాయి. కాని ఇక్కడ అందుకు భిన్నంగా పార్టీలలో బ్లాక్ మెయిల్ నాయకులు తయారవుతున్నారు.

2లో..



## ప్రధాని పర్యటనపై

# నిరసనలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనకు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. జాతీయ కార్మిక సంఘాల, విప్లవ కార్మిక సంఘాలు ఈ పర్యటనపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు సింగరేణి బొగ్గు గనులలో కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్నాయి.

- మోదీ గో బ్యాక్ - కార్మిక సంఘాల నినాదం
- సింగరేణి ప్రైవేటీకరణ ఆపేయాలి
- బొగ్గు గని కార్మికుల వేతన ఒప్పందం వెంటనే అమలు చేయాలి
- ప్రభుత్వ రంగ సంస్థ అమ్మివేయడాన్ని విరమించుకోవాలి
- నేడు బంద్ పిలుపు విజయవంతం చేయండి

2లో..



## బంగారు తెలంగాణను

# బార్ల రాష్ట్రంగా మార్చారు

మిగులు నిధుల రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేశారు

ఓపెన్ కాస్టులతో బొందల గడ్డగా మంథని

సింగరేణి కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారు

అవకాశమిస్తే వైఎస్ఆర్ పాలనను ముంగిట్లో పెడతాను : షర్మిల



16లో...

**రామగిరి, ప్రభాతవార్త:** బంగారు తెలంగాణ రాష్ట్రంను బార్ల రాష్ట్రంగా చేశారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షులు వైఎస్ఆర్ షర్మిల శుక్రవారం ఆరోపించారు. మిగులు నిధులతో ఏర్పాడిన తెలంగాణ రాష్ట్రంను అప్పుల తెలంగాణ, ఓపెన్‌కాస్టులు వద్దని చేప్పిన సీఎం కేసీఆర్ ప్రస్తుతం మంథని గడ్డను బొందల గడ్డ రాష్ట్రంగా మార్చారని, సింగరేణి కార్మికుల సంక్షేమంను గాలికి వదిలేసి సంస్థలోని నిధులను ప్రభుత్వ పథకాలకు తరలింస్తే అప్పుల్లో సంస్థను నెడుతున్నారని పేర్కొన్నారు.

## పడకేసిన పరికరాలతో

# బరువు తెలిసేదెలా..?



**సిరిసిల్ల, ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలో అంగన్వాడీ 12వ కేంద్రంలో పిల్లలను బరువు చూసే పరికరం మరియు గర్భిణీలు, బాలింతల బరువు తెలుసుకోవడానికి ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్ సుమారుగా రెండు సంవత్సరాల క్రితం అందించారు. ప్రస్తుతం పనిచేయకు మూలన పడేశారు. దానిపై బరువు ఉంచినా ఉంచకున్నా ఎప్పుడూ ఒకేరకంగా ఉన్నట్లు రీడింగ్ చూపిస్తుంది. బరువు కొలిచే పరికరాలు కొత్తవి అందించినా అవి సైతం పనిచేయడం లేదు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఎలా లెక్కిస్తున్నారో అన్నది కేంద్రం సిబ్బందికే తెలుసు. ఐసిడిఎస్ సిరిసిల్ల అర్బన్ కేంద్రంలో ఎత్తు కొలిచే పరికరం, బరువు కొలిచే పరికరం కూడా మూలనపడ్డాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య బోధనతో పాటు గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం మెరుగైన పోషకాహారం అందిస్తోంది.

2వ పేజీలో...

# బ్లాక్ మెయిలర్స్ కాసుల కోసం కక్కుర్తి



మొదటి పేజీ తరువాయి...

ప్రధానంగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరుగుతూ అధికారుల పరిధిలో లేని అంశాలను కూడా చెయ్యాలని బలవంతం చేస్తూ, చెయ్యకపోతే బురద చల్లడమే పనిగా పెట్టుకుంటారు. వారి పని చేయని అధికారులు అవినీతికి పాల్పడుతున్నారు. కోట్లలో సంపాదించుకుంటున్నారని అసత్య ప్రచారాలు చేయ్యడానికి సైతం బ్లాక్ మెయిలర్స్ వెనుకాడరు. అటువంటి సంఘటనే ఒకటి కరీంనగర్ జిల్లాలో చోటు చేసుకుంది. కరీంనగర్ జిల్లాలోని కొత్తపల్లి మండలంలోని రేకుర్తి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములు, సీలింగ్ పట్టాలు ఉన్న భూములను రిజిస్ట్రేషన్ చెయ్యాలని, రిజిస్ట్రేషన్ల రద్దు చేయాలని బ్లాక్ మెయిల్ చేయడం ఓ పార్టీలో ఉన్న బ్లాక్ మెయిల్ నాయకునికి పరిపాటిగా మారింది. ప్రజా సమస్యలపై పోరాడాల్సిన పార్టీల నాయకులు వారి రూటు మార్చుకున్నట్లు ఇక్కడే స్పష్టం అవుతుంది. ప్రస్తుం ఓ పార్టీలో జిల్లా స్థాయిలో నాయకుడు (బ్లాక్ మెయిలర్) గతంలోను అనేక వివాదాల్లో తలదూర్చి గతంలో తాను ఉన్న పార్టీకి చెడ్డ పేరు తీసుకురావడంతో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఏకంగా ప్రెస్‌మీట్ పెట్టి మరి సదరు బ్లాక్ మెయిలర్ నాయకున్ని పార్టీ నుండి బహిష్కరించారు. దీంతో అతను కొన్ని రోజులు నిశ్శబ్దంగా ఉండి వేరే పార్టీలో చేరి అక్కడ కూడా తన మార్కును చూపించేలా మళ్ళీ అన్యాయాలకు పాల్పడుతూ, ప్రభుత్వ ఉద్యోగులపై, తప్పుడు ఆరోపణలతో బ్లాక్ మెయిల్స్ చెయ్యడం మొదలు పెట్టాడు. కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామంలో ఉన్న సర్వే నెంబర్ 16లో మొత్తం 16.07 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో 20 సంవత్సరాల క్రితం నిరుపేద రైతులు వ్యవసాయం చేసుకోవడానికి 8.35 ఎకరాల భూమిని సీలింగ్ పట్టాల కింద ప్రభుత్వం కొంత మంది రైతులకు పంపిణి చేసింది. 8.35 ఎకరాలు ఒపెన్ ల్యాండ్ ఇప్పటికి అలాగే ఉంది. అందులో భాగంగానే 16/8 సర్వే నెంబర్‌లో 0.14 గుంటల భూమి సీలింగ్ పట్టా కింద మార్కు అయి ఉంది. 16/8 సర్వే నెంబర్‌లో భూమి రిజిస్ట్రేషన్ ధరణి పోర్టల్ లేకముందు 2017,2018లో గంగాధర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిందని ఆ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని బ్లాక్ మెయిల్ నాయకుడి ప్రధాన డిమాండ్. ఈ సంఘటనతో ప్రస్తుత తహశీల్దార్‌కి ఎటువంటి సంబంధం లేదు. వారి డిమాండ్ నెరవేరక పోవటంతో తహశీల్దార్‌పై అసత్య ఆరోపణలు చేయడం మొదలు పెట్టారు. మొదట ప్రజావాణిలో కంప్లైట్ చేయడం, ఆ తర్వాత కరీంనగర్ కలెక్టరేట్ ముందు ధర్నా చేయడం మొదలు పెట్టాడు సదరు బ్లాక్ మెయిలర్ నాయకుడు... వాస్తవానికి రిజిస్ట్రేషన్ రద్దు చేసే అధికారం తహశీల్దార్లకు ఉండదు. ఈ విషయం చెప్పినందుకు కోపం పెంచుకున్న ఆ బ్లాక్ మెయిలర్ ఆ తహశీల్దార్‌పై బురద చల్లడం మొదలు పెట్టాడు. ధరణి పోర్టల్‌లో ప్రోహిబిటెడ్ లిస్ట్‌లో ఉన్న భూముల పట్టాదారుల పేర్లు మార్చడానికి వీలుపడదు. ధరణి పోర్టల్ అధారంగా ఎటువంటి మార్పులు, చేర్పులు చేయరాదు. దీంతో సర్వే నెంబర్ 16/8లో వారికి సంబంధించిన వాళ్ళ పేర్లు ఎక్కించాలని, పాత రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా గతంలో ఈ సర్వే నెంబర్‌లో ఉన్న భూములు వేరే వాళ్ళకు 2017.2018 సంవత్సర కాలంలో ఈ బ్లాక్ మెయిలర్ నాయకుడు. వారికి సంబంధించిన వాళ్ళే అమ్ముకొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తాజాగా ఈ భూమి విషయంలో గొడవలు తలెత్తడంతో ఆ విషయాన్ని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తూ వారి సమయాన్ని కూడా వృధా చేస్తున్నారు. ఈ సర్వే నెంబర్‌లో అక్రమ కట్టడాలు వెలిసాయని చేస్తున్న ఆరోపణల్లో కూడా ఎటువంటి వాస్తవం లేదని, అక్కడ ఎటువంటి నిర్మాణాలు లేకుండా కాలిగా ఉన్న స్థలాలు చెప్తున్నాయి. రేకుర్తి కరీంనగర్ మున్సిపాలిటిలో కలవడంతో కొంతమంది అడ్డదారిలో పాత గ్రామ పంచాయితీ నుండి ఇంటి నంబర్లు తీసుకొని వాటి ద్వారా రిజిస్ట్రేషన్లు చేస్తుడటం కూడా అధికారులకు తలనొప్పిగా మారిందనే చెప్పుకోవచ్చు. 16 సర్వే నెంబర్‌లో పూర్తిగా నిరుపేద రైతులు వ్యవసాయం చేసుకోవడం కోసం మాత్రమే ప్రభుత్వం కేటాయించింది. ఇప్పుడు ఆ భూములు గుంటకు లక్షల్లో ధరలు పలుకుతుండడంతో కొంత మంది బ్లాక్ మెయిల్ వ్యవస్థకు తెరలేపారు. దొడ్డిదారిన మున్సిపాలిటిలో, పాత గ్రామ పంచాయితీ పర్మిషన్ తీసుకుని వ్యవసాయ భూముల్లో ఇండ్లు నిర్మించాలని చూడటమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులపై అసత్య ఆరోపణలు చేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ బ్లాక్ మెయిల్ నాయకునికి మరో పత్రిక విలేఖరి అండదండలు ఉన్నాయి. అతని సహాయంతోనే ఇద్దరు కలిసి ఈ బ్లాక్ మెయిల్ విషయానికి తెరలేపినట్లు తెలుస్తుంది. ఈ విషయాలను బట్టి చూస్తే పూర్తిగా కేవలం డబ్బుల అశించి,. వారి సన్నిహితుల భూములు తిరిగి చేజిక్కించుకోవడానికే కోసమే ఈ ప్రయత్నం కొనసాగిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. ప్రభుత్వ ఉద్యోగులపై అసత్య ఆరోపణలు చేయడమే కాకుండా జిల్లా ఉన్నతాధికారుల విలువైన సమయాన్ని వృధా చేస్తున్న ఇటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటేనే బ్లాక్ మెయిల్ చేసే నాయకులు మారుతారేమో. మరి ఆ పార్టీ నాయకులు ఆ బ్లాక్ మెయిల్ నాయకునిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరి. అసలు వీరి వెనుక ఉన్నది ఎవరు, ఎవరిని చూసుకొని ఈ అసత్య ఆరోపణలు చేస్తున్నారనే విషయాన్ని నిగ్గు తేల్చాల్సిన అవసరం ఎంతైన ఉంది.

**ధర్నాలో పాల్గొన్న భాదితుల కథనం మేరకు...** శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ ముందు ధర్నాలో పాల్గొన్న వారిలో కొంత మంది భాదితులను విచారిస్తే 16 సర్వే నెంబర్‌లో వారికి అసలు భూమియే లేదని తెలిసింది. ధర్నాలో పాల్గొన్న గొల్లె కనుకయ్యకి రేకుర్తిలోని 106 సర్వే నెంబర్‌లో ఒక ఎకరం భూమి ఉంది అమ్ముకోవాలంటే స్లాట్ బుక్ కావడం లేదని తెలిపారు. అయితే ఈ సర్వే నెంబర్ ధరణిలో కోర్టు స్టే (ఓస్ నెంబర్ 382/2011) కింద మార్కు అయి ఉంది. దుర్గం రాజ్‌కుమార్‌కు రేకుర్తిలో సర్వే నెంబర్ 108లో 0.25 గుంటల భూమి ఉందని తెలిపారు. ఈ ల్యాండ్ కోర్టు కేసు కారణంగా ప్రోహిబిటెడ్ లిస్ట్‌లో ఉందని తెలిపారు.

**సర్వే నెంబర్ 16లో కొత్తగా ఎటువంటి రిజిస్ట్రేషన్స్ జరుగలేదు**

**చిల్లా శ్రీనివాస్, తహశీల్దార్ కొత్తపల్లి**

ప్రభుత్వ భూములు ఎటువంటి అక్రమణలు జరుగకుండా చర్యలు తీసుకుంటున్నాము. కొంత మంది వ్యక్తులు కావాలనే నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామంలో ఉన్న సర్వే నెంబర్ 16లో




మొత్తం 16.07 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో 20 సంవత్సరాల క్రితం సంవత్సరాల క్రితం సీలింగ్ పట్టాల కింద 8.35 ఎకరాల భూమిని కేవలం వ్యవసాయం చేసుకోవడం కోసం కొంతమంది నిరుపేద రైతులకు పంపిణీ చేసింది. 8.35 ఎకరాలు ఓపెన్ ల్యాండ్ ఇప్పటికి ఎటువంటి నిర్మాణాలు లేకుండా ప్రభుత్వ అధీనంలోనే ఉంది. సర్వే నెంబర్ 16/8లో 0.14 గుంటల భూమి కూడా సీలింగ్ పట్టాల కింద మార్కు అయ్యింది. 2017,2018లో గంగాధర సబ్ రిజిస్ట్రార్ అఫీస్‌లో రిజిస్ట్రేషన్ జరిగినట్లు ఆరోపణలు వ్యక్తులు చెప్తున్నారు. ఈ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లు రద్దు చేసే అధికారం తహశీల్దార్‌కి లేదు. ఇందులో అప్పటి నుండి ఇప్పటి వరకు ధరణి ద్వారా ఎటువంటి రిజిస్ట్రేషన్లు జరుగలేదు. ఈ సర్వే నెంబర్‌లలో ఎవరైన నిర్మాణాలు చేపట్టినట్లైతే పూర్తిగా కూల్చివేయడం జరుగుతుంది. అదే విధంగా ఇప్పటి వరకు ఎటువంటి నిర్మాణాలు కూడా జరగలేదు. నేను జూలై 2020లో కొత్తపల్లి మండల తహశీల్దార్‌గా భాద్యతలు స్వీకరించాను. అప్పటి నుండి ప్రభుత్వ భూములు ఎక్కడ రిజిస్ట్రేషన్ జరుగలేదు. ఎవరైతే అసత్య ఆరోపణలు చేస్తున్నారో గతంలో వారికి, వారి సమీప బంధువులకు ఇందులో భూమి ఉండేదని వారికి ఇప్పుడు భూమి పట్టా ఉన్న వారికి ఉన్న వివాదాలు అధికారులు మీద వేయడం సరికాదు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి ద్వారా పూర్తిగా పారదర్శకంగా భూములు రిజిస్ట్రేషన్ చేస్తున్నాం. గతంలో జరిగిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు రద్దు చేసే అధికారం మాకు లేదు. ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకొని వస్తే రిజిస్ట్రేషన్ చేస్తున్నాం. ఎటువంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా ప్రభుత్వం ధరణిలో ప్రభుత్వ భూములు, సీలింగ్ భూములు, కోర్టు కేసులు ఉన్న భూములను ప్రొహిబిటెడ్ లిస్ట్‌లో ఉంచింది. వాటి రిజిస్ట్రేషన్లకి స్లాట్ కూడా బుక్ చేయ్యడం కుదరదు. అటువంటి భుములను రిజిస్ట్రేషన్ కూడా చేయ్యం. గతంలో సర్వే నెంబర్ 55పై ఫిర్యాదులు వచ్చిన వెంటనే జిల్లా కలెక్టర్ ఒక కమిటిని వేసి ఫీల్డ్ విజిట్ చేసి ఎంక్వైరి చేశారు. ఈ కమిటి ఇచ్చిన రిపోర్ట్ మేరకు ఇంటి నెంబర్లు రద్దు చేయడమో, ప్రభుత్వానికి సంబంధించిన భూమిని అక్రమించి ఇల్లు కట్టిన వారికి రెడ్ మార్క్ ఎఫ్‌పి అని రాశారు. ఈ రెడ్ మార్క్ ఎఫ్ అంటే పూర్తిగా ప్రభుత్వ భూమిని, పి అంటే కొంచెం ప్రభుత్వ భూమిని అక్రమించినట్లుగా గుర్తులు పెట్టడం జరిగింది. రేకుర్తిలో ప్రభుత్వం గతంలో ఇచ్చిన ల్యాండ్ పూర్తిగి వ్యవసాయం చేసుకోవడానికి మాత్రమే కేటాయించారు. కానీ ప్రస్తుతం రేకుర్తి, కరీంనగర్ మున్సిపాలిటిలో కలవడంతో దొడ్డిదారిలో ఇంటి నెంబర్స్ కేటాయించుకొని వాటి ద్వారా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ల చేపించుకుంటున్నారు. తహశీల్దార్ కేవలం వ్యవసాయ భూములు మాత్రమే రిజిస్ట్రేషన్ చేస్తారు. కొంతమంది కావాలనే నాపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. వీరిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తాను. తహశీల్దార్ విధులకు ఆటంకం కలిగిస్తూ, అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతాను.

# పడకేసిన పరికరాలతో బరువు తెలిసేదెలా..?

మొదటి పేజీ తరువాయి...

చిన్నారులకు శారీరకంగా ఎదుగుదలను ఎప్పటికప్పుడు గమనిస్తూ నివేదికలు రూపొందించడానికి ఎత్తు బరువు కొలిచే పరికరాలను సరఫరా చేయగా నాణ్యత నిర్వహణ లోపంతో చాలా వరకు అవి పనిచేయడం లేదు. దీంతో అంగన్వాడీ కేంద్రాల్లో బరువు ఎత్తు కొలిచేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 587 కేంద్రాలు ఉన్నాయి. అందులో చిన్నారులు 32,650 మంది ఉన్నారు. బాలింతలు, గర్భిణీలు 3,200 మంది ఉన్నారు. సిరిసిల్ల, వేములవాడ రెండు ప్రాజెక్టులు ఉన్నాయి. బాలల, గర్భిణీలు, బాలింతల్లో పోషక ఆహార లోపం, రక్తహీనత నివారణ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అనేక పథకాలు అమలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా బాలామృతం, కూరగాయలు, ఆకు కూరలతో మధ్యాహ్న భోజనం, గుడ్లు, పాలు అందిస్తున్నారు. చిన్న పిల్లలు వయస్సుకు తగ్గ బరువు ఉన్నారా...! లేదా అన్నది ప్రతి నెలా తప్పనిసరిగా పర్యవేక్షించాలి. నెలలో అందరి ఆరోగ్య సమాచారం పై అధికారులకు తెలియజేయాలి. పిల్లలు ఎవరైనా వయస్సుకు తగ్గ బరువు ఎత్తు లేకపోతే పోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పిల్లలకు ఇవ్వాల్సిన ఆహార పదార్థాల గురించి అంగన్వాడీ కార్యకర్తలు తల్లులకు చెప్పాలి.

**మరమ్మతులకు లేక మూలకు...:** పిల్లలు, గర్భిణీల ఎత్తు, బరువు కొలిచేందుకు ఒక్కో కేంద్రానికి సాల్టర్ స్కేల్ (ఎత్తు కొలిచే పరికరం), స్టేడియో మీటర్, ఇన్ఫెంటో మీటర్, ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్ (పెద్దల బరువు కొలిచే పరికరం) ఇలా నాలుగు రకాల పరికరాలను రెండు సంవత్సరాల క్రితం అందించారు. నాణ్యత నిర్వహణ లోపంతో చాలా కేంద్రాల్లో సరిగ్గా పనిచేయడం లేదు. కొన్నిచోట్ల పూర్తిగా దెబ్బతినగా కొన్ని అంగన్వాడీ



సెంటర్లో కొన్నిచోట్ల మరమ్మతులు లేక మూలకు చేరాయి. ఖచ్చితమైన వివరాలు లేకపోవడంతో చాలా చోట్ల లెక్కలు కొంచెం అటు ఇటుగా పొందుపరుస్తున్నారని విమర్శలు చాలా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరికరాలను మరమ్మతులు లేదా కొత్త పరికరాలు అంగన్వాడీ కేంద్రాలకు అందించాల్సి ఉంది.

# ప్రధాని పర్యటనపై నిరసనలు

మొదటి పేజీ తరువాయి...

గోదావరిఖని ప్రాంతంలో టిబిజికెఎస్, ఎఐటియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్, ఐఎన్‌టియుసి, ఐఎఫ్‌టియు, ఎఐఎఫ్‌టియు తదితర కార్మిక సంఘాల ప్రతినిధులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది కార్మికులు, కార్మిక నాయకులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గో బ్యాక్ అని నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పట్టణంలో వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో టిబిజిఎఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, నాయకులు నూనె కొమురయ్య, గండ్ర దామోదర్ రావు, ఐలి శ్రీనివాస్, గౌతం శంకరయ్య, సురేందర్ రెడ్డి, సంపత్, దేవ వెంకటేశం, వడ్డెపల్లి శంకర్, ఎట్టం క్రిష్ణ, యాదవ రెడ్డి, పుట్ట రమేష్ పాల్గొన్నారు. ఎఐటియుసి నాయకులు కూనంనేని సాంబ శివ రావు, వాసిరెడ్డి, సీతారామయ్య, శేషయ్య, మడ్డి ఎల్లయ్య, గౌతం గోవర్ధన్, కె.కనకరాజు, మద్దెల దినేష్, హెచ్ఎంఎస్ నాయకులు రియాజ్ అహ్మద్, దావు రమేష్, తూటి రామస్వామి, సిఐటియు తుమ్మల రాజారెడ్డి, మెండే శ్రీనివాస్, కుమారస్వామి, ఐఎన్‌టియుసి జనక్ ప్రసాద్, ధర్మపురి, తాటి రాజయ్య, కె.సదానందం, ఐఎఫ్‌టియు, ఎఐఎఫ్‌టియు నాయకులు టి.శ్రీనివాస్, ఐ.క్రిష్ణ, కట్టం విశ్వనాథం, ఈ.రాజేందర్ తదితరులున్నారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దొంగల ముఠా అరెస్ట్

<u>కోరుట్ల, ప్రభాతవార్త</u>

జగిత్యాల జిల్లాలోని కోరుట్ల, వెల్గటూర్, ధర్మపురి, మెట్‌పల్లి పరిధిలోని పలు విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ దొంగల ముఠాను కోరుట్ల పోలీసులు పట్టుకున్నారు. స్థానిక పోలీసు స్టేషన్ 4గురు దొంగలను సీఐ రాజశేఖర్‌రాజు అరెస్ట్ చూపి వివరాలు వెల్లడించారు. కోరుట్ల, వెల్గటూర్, రాయికల్ , బీర్‌పూర్, జగిత్యాల, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, కమ్మర్‌పల్లి, మెట్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ శాఖ వారు వ్యవసాయ భూములకై ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌లను ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామానికి చెందిన నిందితులు సల్వాల అనీల్, గంధం గంగాధర్, మామిడిపల్లి గంగాధర్‌లు, కోరుట్ల మండలంలోని యూసుఫ్‌నగర్‌కు చెందిన అల్లెపు



రమేష్‌లు ముఠాగా ఏర్పడి రాత్రుల సమయంలో వ్యవసాయ భూముల వద్ద గల ట్రాన్స్ ఫార్మర్‌లోని కాపర్‌వైర్‌ను దొంగలించి వాటిలో గల కాపర్‌వైర్‌ను అమ్మడాన్ని వృత్తిగా ఎంచు కున్నారు. ఈ క్రమంలో ఆయా మండలాల పరిధిలో 16నేరాలు చేసి 24ట్రాన్స్‌ఫార్మర్ల కాపర్ తీగను దొంగిలించారు. వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఈ ముఠాను పట్టణ శివారులోని కేదార్‌గార్డెన్ వద్ద నిర్వహిస్తున్న తనిఖీల్లో భాగంగా అదుపులోకి తీసుకొగా, వారి వద్ద నుండి 5వందల కిలోల కాఫర్‌వైర్‌ను, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వరస దొంగ తనాలకు పాల్పడుతున్న ముఠాను మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డి, సీఐ రాజశేఖర్‌రాజుల ఆధ్వర్యంలో స్పెషల్ టీంగా ఏర్పడి ఎస్సైలు సతీష్, శ్యామ్‌రాజు, సుధీర్‌రావు, ఉమాసాగర్, సిబ్బంది చంద్రశేఖర్, శ్రీను, హలీంలు నిందితులను పట్టుకోవడం జరిగిందన్నారు. దొంగల ముఠా సభ్యులను పట్టుకోవడంలో చొరువ చూపిన పోలీసు అధికారులను అభినందించారు.

# విద్యుత్ సమస్యలపై ఫోరంనకు వాట్సప్ ఫిర్యాధు చెయ్యండి

## కన్స్యూమర్ గ్రీవెన్స్ రిడ్రసల్ ఫోరం ఆధ్వర్యంలో సదస్సు

## చైర్ పర్సన్ పి సత్యనారాయణ (సీజీఆర్ఎఫ్)

<u>చిగురుమామిడి, ప్రభాతవార్త</u>

విద్యుత్ వినియోగంలో గృహావసరాలు, వ్యవసాయ రైతులతో బాటు ఇతర వినియో దారులు విద్యుత్ శాఖ వలన ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం కన్స్యూమర్ గ్రీవెన్స్ రిడ్రసల్ ఫోరంనకు ఫిర్యాదును రాతపూర్వకంగా గానీ, వాట్సాప్ ద్వారా కానీ, ఫోన్ ద్వారా కానీ ఫిర్యాదు చేయవచ్చని చైర్ పర్సన్ పి సత్యనారాయణ (సీజీఆర్ఎఫ్) తెలిపారు. ఆపరేషన్ సబ్ డివిజన్ నుస్తులాపూర్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండలం ఇందుర్తి విద్యుత్ ఉపకేంద్రంలో శుక్రవారం రోజున ఏర్పాటుచేసిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార అవగాహన వేదిక సమావేశంనకు ముఖ్య అతిథిగా హాజరైన సత్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్ శాఖ పరంగా తలెత్తే సేవాపర సమస్యలపై గానీ, లూజ్ ఫోల్స్‌గానీ, మీటర్లు స్ట్రక్ గానీ, ఓవర్ లోడ్ ట్రాన్స్‌ఫర్ గానీ, మిడిల్ ఫోల్స్ అవసరం ఉన్నా, కొత్త సర్వీసులు ఇవ్వడంలో జాప్యం అయినా, వ్యవసాయ బావులకు నూతన కనెక్షన్‌లో ఫోల్ గానీ, వైర్ గానీ, ట్రాన్స్‌ఫార్మర్ గానీ సకాలంలో ఇవ్వకపోయినా, ఒకవేళ డీడీలు కట్టిన తర్వాత సర్వీస్ నెంబర్లు ఇచ్చి ఫోల్ వైర్లు ఇవ్వకపోయినా ఈ ఫోరంను సంప్రదించ వచ్చన్నారు. ఇక 9440811299 నెంబర్ గల ఫోరం వాట్సప్‌నకు కూడా ఫిర్యాధులు చేయవచ్చని వారు తెలిపారు. టీఎస్ఎన్‌పిడీసీఎల్ పూర్వపు మూడు (వరంగల్, ఖమ్మం, కరీంనగర్) జిల్లాల ఫరిధిలోని విద్యుత్ వినియోగాదారులు ఈ సీజీఆర్ఎఫ్ ఫోరం ద్వారా సేవల్ని పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కే తిరుమల్ రావు మెంబర్ (టెక్నికల్), ఆర్ చరణ్‌దాస్ మెంబర్ (ఫైనాన్స్), ఎన్ నరెంధర్



ఇండిపిండెంట్ మెంబర్ సీజీఆర్ఎఫ్ టీఎస్ఎన్‌పిడీసీఎల్ వరంగల్ గార్లు, డీఈఈ ఎం తిరుపతి రూరల్ కరీంనగర్, ఏఏఓలు అరవింద్, తిరుపతి, ఏడీఈ కేసీ ప్రశాంత నుస్తులాపూర్, ఏఈలు ఇందుర్తి లక్కిరెడ్డి రాజిరెడ్డి, అరవింద్‌రెడ్డి, ఆంజనేయులు, సబ్‌ఇంజనీర్స్ హరీష్, దేవయాని, పావని, థామస్, వివిధ విద్యుత్ సబ్‌స్టేషన్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. విద్యుత్ వినియో గదారులతో నేరుగా ఇలాంటి సమావేశాలు ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షదాయకమని ఇందుర్తి, నుస్తులాపూర్, చిగురుమామిడి, గన్నేరువరం మండలాలకు చెందిన వినియోగదారులు అన్నారు.

# రామగుండంను స్మార్ట్ సిటీగా ప్రకటించాలి

## - పారిశ్రామిక క్యాడర్ ఏర్పాటు చేయాలి

## - బి పవర్ స్టేషన్‌ను ఉత్పత్తి స్థాయి పెంచాలి

## - రామగుండం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్

<u>గోదావరిఖని, ప్రభాతవార్త.</u>

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)ను ప్రారంభించడానికి వస్తున్న దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాముగండం పారిశ్రామిక ప్రాంతంలోని సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ రామగుండం ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ కోరారు. నరేంద్ర మోడీ వస్తున్న సందర్భంగా శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.



రామగుండం ప్రాంతం అన్ని విధాల సహజ వనరులు ఉన్నప్పటికీ ఈ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆయన అన్నారు. రామగుండంలో నవాబు హయంలో నిర్మించి బి థర్మల్ పవర్ స్టేషన్‌ను 500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల విద్యుత్ కేంద్రంగా ఏర్పాటు చేయడానికి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికను రూపొందించారని, ఇందుకోసం 1200 ఎకరాల భూమి కూడా సేకరించి నిర్మాణ పనులు ఆగిపోయిందని ఆయన తెలిపారు. ఇప్పుడు ఆ భూమిని బిహెచ్ఇఎల్ నుంచి ప్రభుత్వం తిరిగి తీసుకొని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒక 2000 మెగావాట్ల విద్యుత్ కేంద్రంను ప్రారంభించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం చేయడానికి అన్ని అది .కారాలు ఉన్నాయని, ఈ విషయంలో భారత ప్రధాన మంత్రి చొరవ తీసు కొని ఇక్కడ అన్ని సహజ వనరులు ఉన్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంను మరింత అభివృద్ధి చేయాలని రాజ్‌ఠాకూర్ కోరారు. ఇంకా ఈ ప్రాంతంలో ఉన్న సహజ వనరులను వినియోగించు కొని పెద్ద పారిశ్రామిక నగరంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, గాదం విజయ, గట్ల రమేష్, నమీమోద్దిన్ తదితరులున్నారు.

# కిషోర బాలికలకు ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన సదస్సు

<u>ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :</u>

మండలంలోని వర్షకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో చేపడుతున్న గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్‌లో భాగంగా కిశోర బాలికలకు శుక్రవారం అవగాహన సమావేశంను నిర్వ హించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం డా.శ్రీదేవి మాట్లాడుతూ కౌమర దశలో బాలికల్లో వచ్చే మార్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్ఠికాహారం, పరిసరాలలో పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత గురించి బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ తూంగూరి వెంకటేశం, సూపర్‌వైజర్ ఉష, ప్రదానో పాధ్యాయులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, గర్ల్ ఫ్రెండ్లీ టీచర్ మమత, విజయ, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## పలు గ్రామాలలో న్యాయ చైతన్య సదస్సులు

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>




మండల పరిధిలోని పలు గ్రామాలలో న్యాయ చైతన్య సదస్సులను నిర్వహించారు. ఈ మేరకు మండల పరిధిలోని గుమ్లాపూర్, సాంబయ్యపల్లి, కాట్నపల్లి గ్రామాలలో న్యాయ చైతన్య సదస్సులను నిర్వహించారు. ఈసదస్సులలో వరకట్న దురాచారము, అత్యాచారాలు, చెక్ బౌన్స్, ర్యాగింగ్, భూతగాదాలపై ఇతరాత్ర అంశాలపై న్యాయ చైతన్య సదస్సును నిర్వహించారు. సంబందిత అంశాలలో తీసుకోవల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ప్రముఖ ఆడ్వకెట్ మర్రి వెంకన్న స్వామి ఈ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఎల్‌వి చైర్మెన్ వెల్మబాపురెడ్డి, చైల్డ్‌వేల్ఫేర్ కౌన్సిల్ సభ్యులు భూమయ్య, న్యాయవాద విద్యార్థి ప్రవీణ్, గుమ్లాపూర్ సర్పంచ్ అప్పిడి సౌజన్య శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు ప్రజలకు మేలు

<u>రామడుగు ప్రభాతవార్త:</u>

పాన్ ఇండియా అవెర్‌నెస్ క్యాంపెన్ కార్యక్రమంలో భాగంగా



మండలంలోని మోతె, దేశరాజుపల్లి, కిష్టపూర్ గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా న్యాయవాది కట్టెకోల లక్ష్మణ్ మాట్లాడుతూ న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సులతో గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు మేలు జరుగుతుందని వివిధ చట్టాల ఫోక్స్ ఇన్‌ఫర్‌మేషన్ యాక్టు గురించి వివరించారు. అనంతరం పారాలీగల్ వాలంటీర్ గజ్జల రవీందర్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా న్యాయ సేవలు అందించడానికి లీగల్ సర్వీసెస్ అథారిటి ఏర్పాటు చేశారని, దాని ద్వారా మూడు లక్షల రూపాయల లోపు ఆదాయం ఉన్న పేద ప్రజలు అందరూ కూడా ఉచిత న్యాయ సేవలను పొందవచ్చునని తెలిపారు. చైల్డ్‌లైన్ మెంబర్ పుష్పలత మాట్లాడుతూ 1098 నెంబర్‌కు ఫోన్ చేసి పిల్లలపై జరిగే వేదింపులు, అత్యాచారాలు,దాడులు, పనికి పంపడం బడికి వెళ్లకుండా రోడ్లపై తిరిగే పిల్లల గురించి బిక్షాటన చేసే పిల్లలు బ్యాల వివాహాల గురించి సమాచారం ఇస్తే వారికి తగిన న్యాయం చేస్తామని వివరించారు. ఈ సదస్సులలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు అంబటి నారాయణ, కోల రమేష్, జంగిలి శ్రీలత, అంగన్‌వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

<u>మల్యాల, ప్రభాత వార్త:</u>

తనపై పెట్టిన కేసులన్నింటిని తీసివేయాలని, లేకుంటే తన చావుకు ఎస్ఐ కారణమంటూ వాట్సాప్ స్టేటస్ పెట్టి, పోలీస్ స్టేషన్‌కు గురువారం అర్ధరాత్రి వచ్చి డ్యూటిలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ భాస్కర్, కానిస్టేబుల్ ప్రసాద్‌ల విధులకు ఆటంకం కలిగించి న్యూసెన్స్‌కి పాల్పడిన బలవంతపూర్ గ్రామానికి చెందిన నక్క అనిల్ (32) అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు మల్యాల ఎస్ఐ చిరంజీవి తెలిపారు. స్టేషన్‌లో డ్యూటిలో ఉన్న పోలీసులకు విధులకు ఆటంకం కలిగించి భయబ్రాంతులకు గురి చేశారని, అనిల్‌తో పాటు వచ్చిన వారి కుటుంబ సభ్యులు మరికొందరిపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిరంజీవి విలేకరులకు తెలిపారు.

**- మరో కేసులో రిమాండ్....**

కాగా అనిల్ గత నెలలో కొను నారాయణ అనే వ్యక్తి నుండి పోలీస్ కేసు లేకుండా చేస్తానని రూ. 35 వేలు తీసుకున్నట్లు బాధితుడు నారాయణ వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయినట్లు, శుక్రవారం అట్టి కేసులో అనిల్‌ను కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

# పీయం నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దగ్ధం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో పీయం నరేంద్రమోదీ దిష్టిబొమ్మను శుక్రవారనం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ మండ లాధ్యక్షులు, సీనియర్ టీఆర్ఎస్ నాయకులు దారిశెట్టి రాజేష్, సంఘు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేక తెలంగాణ మంత్రులపై ఈడీ దాడులు నిర్వహించడ ం సిగ్గు చేటన్నారు. మంత్రి గంగుల కములాకర్ ఈడీ అధికారులకు పూర్తిగా సహకరించారని, గత 30సంవత్సరాల



నుండి గ్రానైట్ వ్యాపారం చేస్తున్నారని, మంత్రిపై మచ్చ తేవాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వంకు చెంపపెట్టుగా నిజాయితిని నిరూపించు కున్నాంన్నారు. పీయం నరేంద్రమోదీ ఒక బీసీ మంత్రిని అణిచివేయాలని చూడడం సిగ్గు చేటని, ఇలాంటి నీచమైన కుట్రలు చేస్తే బీజేపీకి పుట్ట గతులుండవన్నారు. తెలంగాణ ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట ఉంటారని, బీజేపీని ఎప్పటికీ నమ్మరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, పీఏసీఎస్ చైర్మెన్ భూమారెడ్డి, నాయకులు పుప్పాల ప్రభాకర్, తోట శ్రీనివాస్, మార్గం గంగాధర్, సోమ ప్రభాకర్, దేవేందర్, అరుణ్, నాగరాజు, రాజరెడ్డి, రాజేందర్, అంజయ్య, రాజ్‌కుమార్, శ్రీనివాస్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వరం, రామగుండం ఎరువుల కర్మాగారం

**- 6120 కోట్ల పెట్టుబడితో పునరుద్దరించిన మోడి ప్రభుత్వం**
**- 12న ఆర్ఎఫ్సిఎల్ జరిగే ప్రధాని మోడి సభకు తరలిరండి**
**- బిజేపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**

చొప్పదండి ప్రబాతవార్త:

రామగుండం ఎరువుల కర్మాగారంరైతులకు వరం లాంటిదని 6120 రూపాయల కోట్ల పెట్టుబడితో కేంద్రంలోని మోడి ప్రభుత్వం పునరుద్దరించిందని ఈ నెల 12న ప్రధాన మోడి ఆర్ఎఫ్సిఎల్ ను జాతికి అంకితం చేయనున్నారని ఈ సందర్బంగా అక్కడి ప్రాంతంలో జరిగే సభకు స్వచ్చందంగా రైతులు తరలివచ్చే విధంగా బిజేపి శ్రేణులు కృషి చేయాలని బిజేపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఎన్టిపిసి మైదానంలో ఈనెల 12న జరిగే ప్రధాన మోడి సభకు సంబందించి చొప్పదండి మండలంలో పలు గ్రామాల బిజేపి శ్రేణులతో బిజేపి మండల అద్యక్షులు మావురం సుదర్శన్‌రెడ్డి ఆద్వర్యంలో శుక్రవారం చొప్ప దండిలోని వరలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో సన్నాహక సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి ముఖ్య అథితిగా హాజరై జిల్లా అద్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లా డుతూ బొగ్గుతో నడిచే రామగుండం ఎరువుల



కర్మగారానికి నష్టాలు రావడంతో 1999 సంవత్సరంలో మూసివేశారని తెలిపారు. ఎఫ్‌సిఐ స్థానంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగ స్వామ్యంతో గ్యాస్ ఆదారితంగా ఆర్ఎఫ్‌సిఎల్ 2015 లో ఏర్పడగా, ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి నిర్మాణ పనులు ప్రారంభించారని పేర్కొన్నారు. 2016 ఆగస్టు నెలలో ప్రధాని మోడి ఈ ప్లాంట్‌కోసం మెదక్ జిల్లా గజ్వేల్‌లో శంకుస్థాపన చేశారని నిర్మాణ పనులు 2021 మార్చిలో పూర్తి చేసి ట్రయల్ రన్ను కూడా పూర్తి చేశారని వివరించారు. ఈ ఎరువుల ఫ్యాక్టరీ రైతన్నలకు వరం లాంటిదని ఫ్యాక్టరీ నుంచి ఎరువులు తెలంగాణ, ఎపి, కర్ణాటక, చత్తీస్‌గడ్, మహారాష్ట్రకు సరఫరా అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, మాడుగుల ప్రవీణ్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యాక్షులు దొంతిసారపు సంపత్, మండల ప్రధాన కార్యదర్శి గంకిడి వెంకటరమణారెడ్డి, ఉపాద్యాక్షులు గన్ను నర్సింహారెడ్డి, ఎస్సీ మోర్చా అద్యక్షులు లింగంపల్లి కళ్యాణ్, ఒబిసి మోర్చా అద్యక్షులు పెద్ది వీరేశం, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు నార్ల ఆదిత్య, మ్యాకల రాములు, బూత్ అద్యక్షులు ముద్దం చందు, సంబోజి వెంకటేష్, ఎడ్ల సురేష్, పాలకుర్తి శ్రీకాంత్, శ్రీపాద రవి తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా
# జాతీయ విద్యా దినోత్సవం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



స్వతంత్ర్య భారతదేశ ప్రప్రథమ కేంద్ర విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ విద్యా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ భారతదేశంలో విద్యారంగం అభివృద్ధి కోసం అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషిని కొనియాడారు. గతంలో విద్యాశాఖ ఉండేదని కాని ప్రస్తుతం ఆశాఖను మానవ వనరుల అభివృద్ధి శాఖగా కేంద్ర ప్రభుత్వం మార్చిందని గుర్తుకు చేశారు. విద్య మనిషికి మూడవ కన్నువంటిదని, అందువల్ల ప్రతి పౌరుడు విద్యలో రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలో 21ఏ ప్రచురణ ప్రకారం విద్య ప్రాథమిక హక్కుగా ప్రకటించిందని తెలిపారు. మహానీయుల ఆశయాలకు అనుగుణంగా వ్యవహరించి, వారి అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యరంగం అభివృద్ధి చెందితే, విద్యార్థులకు అన్ని ఆంశాలలో పూర్తిగా అవగాహన కల్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు బిల్ల రాజేంధర్, మనోజ్‌కుమార్, వెంకయ్య, మధుబాబు, శరణ్య, బాబు, లక్ష్మినారాయణ, భూలక్ష్మి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతేనే స్పందిస్తారా...?

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ప్రమాదం జరిగి ప్రాణాలు పోతేనే స్పందిస్తారా...అంటే అవును అనే విధంగా ఉంది అధికారుల తీరు. ఇందుకు నిదర్శనం గోధూర్ గ్రామం నుండి ఇబ్రహీంపట న్నం మండల కేంద్రానికి వెళ్ళే 11కిలోమీటర్ల సింగిల్ తారు రోడ్డును 2015లో డబుల్‌రోడ్డుగా మార్చేందుకు 11కోట్ల రూ.లతో పనులు చేశారు. కాగా ఇటీవల కురిసిన భారీ వర్షానికి రోడ్డు అక్కడక్కడ ధ్వంసమై ప్రమాద భరితంగా మారింది. ఇటీవలే ఆర్ అండ్ బి ఆధికారులు ఈరోడ్డుపై ఉన్న గుంతలు ప్యాచ్ వర్క్ చేపట్టి పూడ్చారు. ప్యాచ్ వర్క్ సరిగా చేయకుండా నామమాత్రంగా చేయడంతో తిరిగి తారు రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఈ రోడ్డు వెంబడి చిన్న వాహనాలతో పాటు భారీ వాహనాలు వందల సంఖ్యలో రాకపోకలు కొనసాగిస్తుంటాయి. రాత్రివేళల్లో ఈ తారు రోడ్డుపై ప్రయాణించే వాహన చోదకులు రోడ్డును అంచనా వేయకుండా ప్రయాణిస్తే ప్రమాదాల బారిన పడే అవకాశం లేకపోలేదు. మండల కేంద్రం నుండి గోధూర్ వరకు కనీసం పది జాగాలలో గుంతలు ప్రమాదకరంగా మారాయి. ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే తారు రోడ్డుపై నాణ్యతతో కూడిన పనులు చేసి గుంతలను పూడ్చి ప్రయాణీకులకు ఇబ్బంది కలగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**త్వరలోనే గుంతలను పూడ్చుతాము : ఆర్ అండ్ బి ఏఈ వేణు**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయని వాటిని పరిశీలించి లక్ష రూపాయల అంచనాతో కూడిన ప్రతిపాదనలు పంపినాము. మంజూరీ కాగానే నాణ్యతతో కూడిన పనులు చేయిస్తామని తెలిపారు.



కోరుట్ల వార్త

# 12వ రోజు రిలే నిరాహార దీక్ష

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కార్మిక స్వర్ణకార, వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ ఇటీవల కోరుట్ల పట్టణంలో కార్పోరేట్ స్థాయిలో జ్యువెల్లరీ వర్క్ దుకాణం ప్రారంభించకుండా ప్రభుత్వం, అధికారులు సహకరించాలని కోరారు. స్వర్ణకారులు చేపడుతున్న దీక్షకు భీంగల్ పట్టణ వ్యాపార సంఘ నిర్వాహకులు మంచిర్యాల రమేష్, గోపి, నర్సయ్య, శ్రీనివాస్, నరేందర్, రవీందర్, గోవర్ధన్, సా ్వమి, వెంకయ్య, మోహన్, రాజేందర్‌రెడ్డిలు, కరీంనగర్ స్వర్ణకార సంఘ సభ్యులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు ఇందూరి ప్రసాద్, బెజ్జారపు చందు, నాయకులు శ్రీనివాస్, రమేష్, కరుణాకర్, రాజు, మారుతి, నరేష్, లవణ్, రాంప్రసాద్, శ్యాంసుందర్, గోవర్ధన్, శ్రీనివాస్, సురేష్, ఉదయ్‌శర్మ, నవీన్, భాస్కర్, నాగరాజు, వేణు, ప్రశాంత్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ డీఈకి అభినందన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మెట్‌పల్లి డివిజనల్ ఇంజనీర్‌గా తిరుపతి బదిలీపై రాగా ఆయనను యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈ.వేణు, బండ రాజనీర్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు దేవరాజు, శ్రీధర్‌లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఈకి విద్యుత్ కార్మికుల సమస్యలపై చర్చించగా, సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కరిండానికి కృషి చేస్తానని తెలపారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు భూమేశ్వర్, నారాయణ, సంపత్, శంకర్, రమేష్, రాంబాబు, రాజేందర్, కార్మికులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి పరామర్శ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని విఫంచి చీట్‌ఫండ్ మేనేజర్ దురిశెట్టి లక్ష్మీనారాయణ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. కాగా ఆయన ఆరోగ్య పరిస్థితిని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు పరామర్శించి, పలు సూచనలిచ్చారు. ఆయన వెంట మండలాధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, శంకర్, నారాయణలున్నారు.

జగిత్యాల వార్త

# మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

## తీన్‌ఖని వద్ద స్మారక స్థూపం ఏర్పాటు చేయాలి
## యూత్ అధ్యక్షుడు మూజాహీద్ ఆదిల్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

భారతరత్న, భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివని మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ యూత్ అధ్యక్షుడు మూజాహీద్ ఆదిల్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జగిత్యాల పట్టణంలోని తీన్‌ఖని చౌరస్తా వద్ద మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 134వ జయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ యూత్ అధ్యక్షుడు ముజాహీద్ ఆదిల్



మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ఆజాద్ త్యాగాలు వెలకట్టలేనివన్నారు. ప్రముఖ విద్యావేత్త అయిన కలాం దూర దృష్టితో విద్యావ్యవస్థను దేశంలో పటిష్టం చేశారన్నారు. తన జీవితాన్ని దేశంకోసం అంకితం చేసిన గొప్ప నాయకులు అని, కలాం అడుగు జాడల్లో నడుస్తూ ఆయన సేవలను స్మరించు కోవాల న్నారు. ఆయా మండలాల్లో స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలు ఏర్పాటు చేశారని, , దేశ స్వాతంత్ర్య పోరాటంలో తన జీవితాన్ని ధార పోసిన కలాం స్మారక చిహ్నాంను ఏర్పాటు చేయ డంలో మాత్రం ఎందుకు అలసత్వం వహి స్తున్నా రన్నారు. ప్రభు త్వాన్ని, ప్రజాప్రతి నిధులను ఎన్నోసార్లు విన్నవించిన మౌలానల స్మారక స్థూపాన్ని నిర్మించాలని పట్టించు కోవడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్మారక స్థూపాన్ని నిర్మిం చాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కోఆప్షన్ రియాజ్ మామా, కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సిరాజ్ ఉద్దీన్ మన్సూర్, నాయకులు మెయిజ్ ఉద్దీన్, సోహైల్, మహమ్మద్ నాజీమ్, సికందర్, రియాజ్, అబ్దుల్ రెహమాన్, వసి, ఖైసర్, హకీమ్, షాకీర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఏబిఆర్ఎస్ఎం జాతీయ మహాసభల్లో తపస్ జగిత్యాల నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ తపస్ జాతీయ అనుబంధ సంఘం (ఏబిఆర్ఎస్ఎం) అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ జాతీయ మహాసభలు ఈనెల 11 నుండి 13 వరకు బెంగుళూర్‌లో జరుగుతున్నాయని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినిపల్లి ప్రసాద్ రావులు తెలిపారు. దేశవ్యాప్తంగా 3 వేల మంది ఉపాధ్యాయ, అధ్యాపకులు పాల్గొంటున్న ఈ మహాసభల్లో ఇండియా టూ భారత్ అనే అంశంపై ప్రధానంగా సెమినార్లు ఉపన్యాసాలు ఉంటాయని జాతీయ విద్యావిధానంపై చర్చలు తీర్మానాలు ఉంటాయని, భవిష్యత్ విద్యావిధానంపై కార్యశాలలు ఉంటాయని వారు వివరించారు. ఈ మహాసభల్లో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాదరావు, రాష్ట్ర సహాధ్యాక్షులు అయిల్నేని నరేంధర్‌రావు, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వోడ్నాల రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకటరమణరావు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కన్వీనర్ ఎలిగేటి రాజేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ పట్ల విద్యార్థులకు అవగహన

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని జడ్పీహెచ్ పాఠశాలలో శుక్రవారం గర్ల్స్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్‌లో భాగంగా విద్యార్థులకు న్యూట్రిషన్‌పై విద్యార్థులకు అవగహన కల్పించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు న్యూట్రిషన్ గల ఆహారం మనం తీసుకునే ఆహారంలో ప్రతి రోజు ఉండేలా చూసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల గూర్చి చర్చించి వాటి నివారణ మార్గాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ ఫ్రెండ్ టీచర్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు తిరుపతి, జ్యోతి, సత్యనారయణ రెడ్డి, అఫ్రోజ్ జహాన్, మంజు భార్గవి, రమేష్, మల్లేశం, ఎఎన్ఎంలు లలిత, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం చెక్కులు పంపిణీ

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండలం కంచర్లలో ఎత్తిపోతల పతకంతో నష్టపోతున్న రైతులకు శుక్రవారం సర్పంచి రజిత, ఎమ్మార్వో తఫజుల్ నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. 65 మందికి రూ. 46 లక్షల చెక్కులను అందజేశారు. ఎత్తిపోతల పనులు పూర్తయితే గొలుసుకట్టు చెరువులు జల కలను సంతరించుకుంటాయన్నారు. దీంతో రైతులు పంట సాగుకు ఎలాంటి ఢోకా ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అరుణ్, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్‌నాయక్, నాయకులు లింబాద్రి, శ్రీరాంనాయక్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని ఎల్లాపూర్, లింగాపూర్, బతికపెల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలలో సాధరణ మర్మత్తులో భాగంగా విద్యుత్ అంతరాయం కలుగునని పెగడపల్లి, బతికపల్లి ఎఈలు శ్రీనివాస్, మధు ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లాపూర్, లింగాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నాం 12 గంటల వరకు, బతికపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నాం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగునని రైతులు వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఉపాధికూలీలకు శిక్షణ సర్టిఫికేట్లు అందజేత

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండలం గర్జనపల్లిలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణ తరగతులకు హాజరైన కూలీలకు శుక్రవారం సర్టిఫికేట్లు అందజేశారు. ఈజీఎస్‌లో వంద రోజులు పూర్తి చేసుకున్న కూలీలకు తరగతులు నిర్వహించినట్లు కేవీకే డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. పోందిన శిక్షణను ఉపాధిగా మర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కరుణ, వైస్ ఎంపీపీ ఈసంపల్లి హేమ, ఎంపీడీవో భారతి, ఏపీఎం శ్రీకాంత్, ఏపీవో శ్రీహరి, శాస్త్రవేత్తలు ప్రశాంతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా రఘువీరరెడ్డి నియామకం

బీర్‌పూర్,ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యునిగా నగన్నగారి రఘువీరరెడ్డిని నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు, సత్యనారాయణ, ఎంపి ధర్మపురి అర్వింద్, మండల అధ్యక్షుడు మ్యాడ జనార్ధన్, మండల ఇంచార్జీ మధన్‌మోహన్, ఆడేపు రమేష్‌లకు నియామకమైన రఘువీరరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## విహారయాత్రతో మానసికోల్లాసం

వీర్నపల్లి, ప్రభాతవార్త:



విజ్ఞాన విహారయత్రలతో మానసికోల్లాసం లభిస్తుందని ఎంపీటీసీ అరుణ్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం రాశిగుట్టకు తీసుకువెళ్లారు. ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాంతి పరావర్తణం కారణంగా గుట్టపై ఉన్న మనుషుల రంగుల్లో మార్పును వివరించారు. అనంతరం అటవీ అందాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రవి, ఎస్ఎంసీ చైర్మన్ సంతోష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్, పద్మ, కృష్ణవేణి, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత షుగర్ వైద్య పరీక్షలు

రామడుగు ప్రభాతవార్త:

మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలోని ప్రజలకు లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 120 మందికి షుగర్ నిర్ధారణ పరీక్షలు చేయగా 22 మందికి షుగర్ ఉన్నట్లు నిర్ధారణ కాగా టాబ్లెట్స్ నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిమందులు వాడాలని తెలిపారు. ఈ సందర్భంగా జోన్ చైర్మెన్ కర్ర శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ షుగర్ రాకుండా రోజు వ్యాయామం చేయాలని మితమైన ఆహారం తీసుకోవాలని మద్యపానానికై, దుమపానానికి దూరంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అద్యక్షులు చాడ దామోదర్ రెడ్డి, లయన్ మెంబర్స్ గంటి రాజిరెడ్డి, గోలి మదుసూదన్ రెడ్డి, కర్ర రాజిరెడ్డి, కొడిమ్యాలలో వెంకటరమణ, కోట్ల మల్లేశం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణ ఉద్యమకారునికి
# గుర్తింపునిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం
### - మార్కెట్ చైర్మెన్‌గా గడ్డం చుక్కారెడ్డి నియామకం

చొప్పదండి ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర సాదన కోసం ఎందరో నాయకులు ప్రజలు పలు సంఘాలు కృషి చేశాయి. ఈ నేపథ్యంలో చొప్పదండి ప్రాంతంలో తెలంగాణ ఉద్యమ సాధన కోసం గడ్డం చుక్కారెడ్డి అందించిన ఉద్యమ సేవలు స్లాగనియం. రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావు, ఐటిశాఖమంత్రి తారక రామారావు చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్, ప్రణాళిక సంఘం వైస్ చైర్మెన్ బోయినిపల్లి వినోద్ కుమార్ ఆదేశాల మేరకు ఎన్నో ఉద్యమాలు చేపట్టిన మండలపరిధిలోని రెవెల్లి గ్రామానికి చెందిన గడ్డం చుక్కారెడ్డి అందించిన సేవలకు గుర్తింపు లభించింది. ఈ మేరకు ఆయనను చొప్పదండి పట్టణంలోని జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ గా, వైస్ చైర్మెన్‌గా చీకట్ల రాజశేఖర్‌ను నియమిస్తూ ఉత్తర్వులను విడుదల చేశారు. పాలక



వర్గ సభ్యులుగా గాండ్ల శ్రీనివాస్, బైరగోని ఆనందం, దుబ్బాక మల్లేశం, దిటి మధు, ఏనుగు స్వామిరెడ్డి, వడ్లూరి భూమయ్య, ఉస్కేమల్ల మధు, చొక్కల్ల తిరుపతి, తాళ్లపల్లి రాజ మల్లయ్య, మారం రాజు, తొడుపు నూరి వెంకటేశం, నలు మాచు కాశినాథం, పిఎసిఎస్ చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ కరీంనగర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ గంగాధర చైర్‌పర్స న్ మున్సి పాలిటి చొప్పదండి సభ్యులుగా నియమాక ఉత్తర్వు



లను విడుదల చేశారు. ఈ సంద ర్భంగా నూతనంగా నియామకం అయిన మార్కెట్ కమిటి పాలక వర్గం మాట్లాడుతూ ఉద్యమ కాలంలో అందించిన సేవలను గుర్తించి తమకు అవకాశం కల్పించినందుకు రుణపడి ఉంటామని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావు రాష్ట్ర ఐటి పురపాలక శాఖమంత్రి కెటి రామరావు రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మెన్ బోయినిపల్లి వినోద్‌కుమార్, చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ తోపాటు వారి నియామాకానికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.



మెటుపల్లి వార్త

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎంపీపీ కూసుమట్ల రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాల్లోని తమ పంటను అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ వెంకటయ్య, నాయకులు రామ్‌గోపాల్‌రెడ్డి,రవీందర్‌రెడ్డి,రామకృష్ణరెడ్డి,కత్తర్ల రాయమల్లు,సింగిల్ విండో డైరెక్టర్లు,రైతులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకచ్చి మద్దతు ధర పొందాలి-పుట్ట మధు

రామగిరి, నవంబర్11, ప్రభాతవార్త



ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యంను తీసుకచ్చి ప్రభుత్వం కల్పింస్తున్న మద్దతు ధర పొందాలని జిల్లా పరిషత్ ఛైర్మెన్ పుట్ట మధుకర్ అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే శుక్రవారం రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామాల్లో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా పరిషత్ ఛైర్మెన్ పుట్ట మధుకర్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండిచిన ధాన్యంను దళారులకు ముట్ట చేప్పి నష్ట పోకుండా ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యంను తీసుకచ్చి ప్రభుత్వం కల్పింస్తున్న మద్దతు ధర పొందాలని రైతులకు చూచించారు. 24 గంటల కరెంట్, రైతు భీమా, రైతు బంధు కల్పింస్తున్న రైతు బంధువుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. రైతు సంక్షేమంకు కేసీఆర్ కృషి ప్రతి రైతు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్, ఎంపిపి ఆరేళ్ళి దేవక్క, ఆయా గ్రామాల సర్పంచులు పల్లె ప్రతిమ, బడికెల విజయ, జెడ్పిటీసీ శారధ, వైస్ ఎంపిపి శ్రీదేవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శెంకేషి రవీందర్, ఎంపిటీసీలు, ఉప సర్పంచులు, మండల స్థాయి అధికారులు తదితరులున్నారు.

**లొక్కకేసారంలో కేంద్రం ప్రారంభం...**

మండలంలోని లొక్కకేసారం గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంను గ్రామా సర్పంచ్ ఎండి మంజూర్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ కేంద్రంకు ధాన్యంను తీపుకచ్చి ప్రభుత్వం కల్పింస్తున్న మద్దతు ధర పొందాలని కోరారు.

# నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**- జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగులకోసం ప్రభుత్వ నియామాకాలు చేస్తున్న నేపథ్యంలో నిరుద్యోగ యువకులు ఉద్యోగ అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిఎస్పి ఎల్పిఆర్‌లో అర్హత సాధించి ఫిజికల్ ఫిట్‌నెస్‌కోసం ప్రయత్నం చేస్తున్న అభ్యర్థులకు పుట్ట లింగమ్మట్రస్టు ద్వార వారికి షూలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ అవకాశాలు కల్పించేలా అన్ని చర్యలు తీసు కుంటుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిదంగా పేదవాని ఆకలితీర్చటానికే పుట్ట లింగమ్మట్రస్టు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రస్తుతం ఫిజికల్ ఫిట్‌నెస్ సాధించిన అభ్యర్థులకు పౌష్టికాహారాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. యువతకు ప్రోతా సహాం అందించటంలో ముందుంటామని వారికి అన్ని విధాలుగా సహాకారం అందిస్తూ రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగం సాధించుకుని మంథని ప్రాంతానికి సేవచేయాలన్నారు. అంబేడ్కర్ కేవలం 10 సంవత్సతరాల కోసమే రిజర్వేషన్లు ఏర్పాటు చేస్తే గత పాలకుల కారణంగా ఇంకా రిజర్వేషన్లను కొన సాగించాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పుట్ట శైలజ తదితరులు పాల్గొన్నారు.

## చతుర్థిపూజలు అందుకున్న మహాగణపతి

మంథని - ప్రభాతవార్త



ప్రతినెలలో ఒకసారి వచ్చే సంకటహార చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మంథని పట్టణంలోని శ్రీ మహాగణపతి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. పట్టణంలోని తమ్మచెరువుకట్ట వీధిలోని శ్రీ మహాగణపతి దేవాలయం ఎంతో విశిష్టత సంతరించుకుంది. కార్తీక మాసంలో వచ్చే ఏకైక సంకటహార చతుర్థి పర్వదినం రోజున గణపతి దేవునికి 121 మోదుకలు సమర్పించటం ఎంతో శ్రేయస్కారం.అదేవిధంగా ప్రతినిత్యం ప్రతి మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో ఈదేవాలయానికి వచ్చి పూజలు చేస్తారు. సంకటహార చతుర్థి రోజున మంథని పట్టణం నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు వచ్చి పూజలు చేస్తారు. సంకటహార చతుర్థి దీక్ష తీసుకున్న భక్తులు రాత్రి చంద్రోదయం అయిన తరువాత ఉపావాసదీక్ష విడుస్తారు. ఈ సందర్భంగా దేవాలయం పూజారులు పల్లి సంజీవ్, పల్లి రాము సోదరులు స్వామివారిని అందంగా అలంకరించి భక్తులకు సౌకర్యంగా ఏర్పాటు చేశారు.

## అదనపు కలెక్టర్‌ను కలిసిన జిల్లా కాంగ్రెస్ కౌన్సిలర్లు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:



జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా భాద్యతలు స్వీకరించిన ఐఎఎస్ అధికారి మంద మకరంద్‌ను శుక్ర వారం నాడు జగిత్యాల మున్సిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్లు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సంద ర్భంగా జగిత్యాల మున్సి పలిటీపై ప్రత్యేక శ్రద్ద చూపాలని, మున్సి పాలిటీ అభివృద్ధి పనులపై, పట్టణ ప్రగతిపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు సిరజుద్దిన్ మన్సూర్,కౌన్సిలర్ నక్క జీవన్,నాయకులు గాజుల రాజేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతులకు ఆత్మబంధువు కెసిఆర్

**సింగిల్‌విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథని రూరల్ - ప్రభాతవార్త



రాష్ట్రంలోని రైతులందరికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆత్మబంధువుగా నిలిచాడని మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సింగిల్‌విండో ఆధ్వర్యంలో మండలంలోని ఎక్లాస్‌పూర్, నాగారం, గుంజపడుగు, లక్కేపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించటంతో పాటు వారికి రైతు భీమా, రైతు బందు, మిషన్‌కాకతీయ లాంటి అనేక కార్యక్రమాలు చేస్తూ రైతులకు ముఖ్యమంత్రి ఆత్మబందువుగా మారాడని ఆయన అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఎక్కడి తీసుకెళ్లకుండా గ్రామాల్లోనే జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు సహాకారంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మంథని మండలంలో అత్యధికంగా 33కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.20060, సాధారణ రకానికి రూ.2040 మద్దతు ధరను చెల్లించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, రైతుబందు అధ్యక్షుడు ఆకుల కిరణ్, మాజీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, నాయకులు వేల్పుల గట్టయ్య, గొబ్బూరి వంశీ, సంఘం సిఇవో మామిడాల ఆశోక్‌కుమార్‌తో పాటు డైరక్టర్లు పాల్గొన్నారు.

## ఫెయిర్ వెల్ సినిమా షూటింగ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం ఘన్ముకుల గ్రామంలోని భవాని శంకర ఆలయంలో శుక్రవారం ప్రోడ్యూసర్లు కాంతాల వెంకట్, రాజిరెడ్డి, భాను ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సాయి ప్రకాష్ రెడ్డి దర్శకత్వంలో నటి, నటీమనులు మణి, స్నేహలు తెరకెక్కనున్న ఫెయిర్ వెల్ షూటింగ్‌ను ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూట్యూబ్ స్టార్ గంగవ్వ, రచ్చ రవిలతో పాల్గొన్నారు. ప్రోడ్యూసర్లు మాట్లాడుతూ... ఈ సినిమా సుమారు నెల రోజులు గ్రామీణ ప్రాంతంలో బ్రాహ్మజీ, ఆమని వంటి స్టార్లతో నిర్మించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, సర్పంచులు సునీత మల్లారెడ్డి, నీలకుమార్, ఎంపిటిసి సంజీవ రెడ్డి, విండో డైరెక్టర్‌తో పాటు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ వైస్ చైర్మన్ మహామ్మద్ అంకూస్‌కు ఇవ్వాలని వినోద్ కుమార్‌కి వినతి

**- దూదేకుల సంఘ నాయకులు**

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

వెనుకబడిన దూదేకుల సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, టిఆర్ఎస్ ఉద్యమకారుడు మహామ్మద్ అంకూస్‌కి ఈసారి జమ్మికుంట మార్కెట్ కమిటి వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని కోరుతూ దూదేకుల సంఘం నాయకులు శుక్రవారం రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షుకూర్, టిఆర్ఎస్



నాయకుడు అజీమ్, దూదేకుల సంఘ నాయకులు బందే అలీ, హుస్సేన్, హస్సన్, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో పనులను పూర్తి చేయాలి

## మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

<u>సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :</u>



మున్సిపల్ పరిధిలోని అభివృద్ధి పనులను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ జూనియర్ కళాశాల మైదనంలో నిర్వహింస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించారు .ప్రజల సౌకర్యార్థం క్రీడరంగాన్ని ప్రొత్స హిస్తు మైదానాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. నాలుగ ఎకారాల విస్తీర్ణంలో క్రికెట్ గ్రౌండ్, వాలిబాల్ కోర్టు, టెన్నిస్ కోర్టు వాకింగ్ ట్రాక్లలను మైదనంలో రెండు కోట్లలతో అభివృద్ధి పరుచు కొవడం జరుగుతుందని అన్నారు. 23వార్డులో మిని స్టేడియంలో వాలిబాల్ అకాడామి ఏర్పరిచి క్రీడాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం వెంకం పేటలోని ఉదరకాలువను పను లను పరిశీ లించారు. చిన్నపాటి వర్షాం కురిసిన వెంకంపేట పద్మనగర్, సంజీవ య్యనగర్ లోని ఉదరకాలువ నీటి ఉద్రికంగా ప్రవహించడం వల్ల పలు ప్రాంతలు జలమయం అవుతున్నందున, కాలువ శాశ్వత పరిష్కరంకు 6 కోట్లలతో పనర్ నిర్మాణం పనులు చేయడం జరుగుతుందని అన్నారు. కాలువ కల్వర్ట్ నిర్మాణ పనులను నాణ్యత తలో నిర్మించా లని అన్నారు. ఈ పరిశీలినలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్, రాపల్లి అరుణ, డి ఈ ప్రసాద్, ఏఈ వరుణ్, వెంకటేష్, నాయకులు జిందం చక్రపాణి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో పరిశుభ్రతను పాటించాలి

<u>సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :</u>



పట్టణంలోని కుసుమ రామయ్య పాఠశాలలో వంట గది పరిసరాలు పరిశుభ్రంగా లేవని బీసి విద్యార్ధి సంఘం రాష్ట్ర కోఅర్డినేటర్ కంచర్ల రవిగౌడ్ అన్నారు. శుక్రవారం డిఈఒ కార్యాలయంలో మరుగుదోడ్ల వద్ద మధాహ్న భోజనం కోనసాగిస్తున్నారని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసి విద్యార్థి రాష్ట్ర కోఆర్డినేటర్ మాట్లాడుతూ మరుగుదోడ్ల ప్రదేశంలో మధ్యాహ్న భోజనం విద్యార్ధులకు అన్నం పేడుతున్నరని అన్నారు. విద్యార్ధులు అనారోగ్యం చెందుతారని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మరుగుదోడ్లలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల ప్రకాష్, నరేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మౌలానాఅబుల్‌కలాం

## ఆజాద్ జయంతి వేడుకలు

<u>మంథని రూరల్ - ప్రభాతవార్త</u>



భారతదేశ తొలి విదా ్యశాఖ మంత్రి మౌలానాఅబుల్‌కలాం ఆజాద్‌జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు పోలు శివ, కౌన్సిలర్ పెంద్రు రమ సురేశ్‌రెడ్డి,, మాజీ సర్పంచ్‌లు రాంరాజశేఖర్, దొనగోర్ల శ్రీనివాస్, చంద్రు రాజమల్లు, నాయకులు ఆజీంఖాన్, ముస్కుల సురేందర్‌రెడ్డి, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్వర్యంలో షుగర్ నిర్ధారణ పరీక్షలు

<u>సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :</u>



లయన్స్ క్లబ్ అధ్వర్యంలో పట్టణంలోని అంబెద్కర్ నగర్ కమాన్ ఏరియాలో 113 మందకి షుగర్ నిర్ధారణ పరిక్షలను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ గుగ్గిళ జగన్ మాట్లాడుతూ ఇంటర్నేషల్ గైడ్ లైన్ ప్రకారం షుగర్ నిర్ధారణ పరిక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. షుగర్ వ్యాధి పట్ల పూర్తి అవగాహన లేకపోవడంతో అన్ని ఏరియాలో నిర్ధారణ పరిక్షలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిసిఎస్ దుర్గాప్రసాద్, కోశాధికారి భానుప్రసాద్, పిడిజి శివప్రసాద్, బుడిమె శివప్రసాద్, అకునూరి బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టి పాఠశాలలో మైనార్టీ దినోత్సవ వేడుకలు

<u>ప్రభాతవార్త, గంగాధర...</u>



గంగాధర మండల కేంద్రంలో మైనార్టి గురుకుల పాఠశాలలో మైనార్టి దినోత్స వ, జాతీయవిద్యాదినోత్స వం, మైలానాఅబుల్‌కలాం దినోత్స వం వేడుకలు ప్రిన్సిపాల వారుణి ఆద్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రన్సిపాల్‌ను గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు ప్రత్యేకంగా సన్మానించారు. కురిక్యాల సర్పంచ్ మేచినేణి నవీన్‌రావును సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వై. బాస్కర్‌రావు, గంగాధర ఎస్సై రాజు, సర్పంచ్‌లుమేఘరాజు,, దామోధర ,నజీర్, కోఆప్షన్ సభ్యులు సుక్రుద్దిన్, ఆద్యాపకబృదం విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో డ్రైడే నిర్వహణ

<u>ప్రభాతవార్త, గంగాధర...</u>

గంగాధర మండలం మల్లాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆకుల శంకర్ ఆద్వర్యంలో శుక్రవారం డ్రైడే నిర్వహించారు. పరిసరాల పరిశుబ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలు శుబ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీటినిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. ఇంటింటికి వెళ్ళి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపివో జనార్ధన్‌రెడ్డి కార్యదర్శి శారద, అంగన్‌వాడి టీచర్స్, వార్డు సభ్యులు కమలాకర్, మణెమ్మ, రాములు తదితరులు ఉన్నారు.






### 108, 102 అంబులెన్స్‌లో అక్సిజన్

## నిల్వలు చెక్ చేసుకోవాలి

<u>సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :</u>



సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలోని 108,102 అంబులెన్స్‌లో అక్సిజన్ నిల్వలు చెక్ చేసుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం అన్నారు. శుక్రవారం ఏరియా ఆసుపత్రిలోని 108,102 అంబులెన్స్‌లను జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం పరిశీలించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ వాహనాలను తరుచు చెక్ చేసుకోవాలని సూచించారు. అక్సిజన్ నిల్వలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పవర్‌పాయింట్ నడుపుతూ అత్యధిక కేఎంపిఎల్ తీసుకురావాలని వాహన మరమ్మత్తులు ఏదైన ఉంటే తన దృష్టికి తీసుకువచ్చి తక్షణమే చేయించుకోవాలని అన్నారు. ట్రాపిక్ రూల్స్ ఖచ్చితంగా పాటించాలని, వాహన రిజిస్టేషన్ పేపర్లు తదితర డాక్యుమెంట్ వాహనంలో అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. అశాలకు అంగన్‌వాడి గ్రామ సర్పంచులకు 108 అంబులెన్స్‌పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది పెద్ది శ్రీనివాస్, వడ్నాల అనిల్ కుమార్, 102సిబ్బంది అరుణ్, ఎండి బాబా, రాజశేఖర్, అనిల్ శ్రీకాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో ఎన్‌సిడి మందుల కిట్ పంపిణీ చేసిన సర్పంచ్

<u>మంథని రూరల్ - ప్రభాతవార్త</u>



ప్రభుత్వం గ్రామాల్లోని ప్రజల ఆరోగ ్యంపైన ప్రత్యేక శ్రద్ద కనభర్చే కార్య క్రమంలో బాగంగా ఎన్‌సిడి మందుల కిట్‌ను అందజేయగావాటిని మండలంలోని రచ్చపల్లి గ్రామంలో శుక్రవారం సర్పంచ్ కనవేన శ్రీనివాస్ పలువురికి పంపిణీ చేశారు. మండలంలోని గద్దలపల్లి పిహెచ్‌సి ఆద్వర్యంలో ఎన్‌సిడి కిట్లను పంపిణీ చేశారు. గ్రామంలోని ప్రజల్లో బిపి, షుగర్ ఉన్నవారికి ఉన్నతమైన జీవన ప్రమాణం పెంచుకోవటానికి ఈ ఎన్‌సిడి కిట్ ఉపయోగపడుతుందని సర ్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుర్రాల సదానందం, హెల్త్‌సూపర్ వైజర్ మెర్సీమాని, ఎఎన్ఎం ఉమాదేవి, జ్యోతి, ఆశావర్కర్లు స్వరూప, సునిత పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ఈటల

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>



వీణ వంక మండలం లోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మ్యాక రాములు, ఉయాల శ్రీనివాస్‌లతో పాటు మండలం లోని ఇప్పలపల్లి, లస్మక్కపల్లి గ్రామా లకు చెందిన వ్యక్తులు వివిధ కార ణాలతో మృతి చెందగా తమ నాయకుల ద్వారా సమా చారం అందుకున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నేతలు ఆదిరెడ్డి, మాడుగూరి సమ్మిరెడ్డి, మోటం వెంకటేష్, గౌతం రెడ్డితో పాటుపాల్గొన్నారు.

# వైభవంగా అష్టోత్తర శత కలశాభిషేకం

**- లోక కళ్యాణార్థం కలశాభిషేకం**
**- ప్రత్యేక పూజలు,ముడుపులు చెల్లించుకున్న భక్తులు**
**- అత్యధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలు**

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని పురాణీపేట పోచమ్మతల్లి దేవాలయంలో కారికమాసం సందర్బంగా సోమవారం బ్రహ్మశ్రీ తిగుళ్ల విషుశర్మ ఆధ్వర్యంలో వైభవంగా అష్టోత్తర శత కలశాభిషేకం నిర్వహించారు.అనంతరం అనేక మంది మహిళలు,సుహాసినిలు అమ్మవారికి ప్రత్యేక పూజలు,ముడుపులు చెల్లించుకున్నారు.ఈ సందర్బంగా విషుశర్మ మాట్లాడుతూ జన సంరక్షణే జగజ్జనని ధ్యేయంగా ఆదిపరాశక్తి అంశతో స్వయంభుగా వెలిసిన లోకమాత పోచమ్మతల్లి ఆలయంలో



కార్తికమాసంలో కలశాభిషేకం నిర్వహించటం శుభకరమని, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలంటే అమ్మ దయ వుండాలన్నారు.పోచమ్మ అంటే అందరిని బ్రోచే అమ్మ అని,జగిత్యాల జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని,ఇంతటి విశిష్టమైన పోచమ్మతల్లి దేవాలయంలో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ప్రత్యేక వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించటంతోపాటు వైభవంగా ప్రత్యేకపూజలు



చేయడం హిందూ సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు ఆలయాన్ని సందర్శించి,పోచమ్మతల్లిని దర్శించుకొని,తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో 46వ వార్డు కౌన్సిలర్ ములస్తం లలితతో పాటు ఆలయపూజారి అంగడిమఠం చరణ్‌కుమార్,ఆలయ కమిటీ అధ్యక్షులు గాజుల రాజేంధర్,ఉపాధ్యాక్షులు నాగమల్ల మనోహర్,ప్రధాన కార్యదర్శి డా.రాజగోపాల చారి,కోశాధికారి రేపల్లి హరికృష్ణలతో పాటు కార్యవర్గ సభ్యులు సంగని విద్యాసాగర్,జనగామ గంగాధర్,ములస్తం మల్లికార్జున్,అయిలా చంద్రప్రకాష్,గాజోజి రాఘవచారి,తుమ్మనపల్లి సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో విద్యాభివృద్ధికి ఎంతో కృషి

**- మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి**
**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దేశంలో విద్యాభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎంతో కృషి చేశారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.తెలంగాణ మైనార్టీ రెసిడెన్సియల్ జూనియర్ కాలేజి బాయ్స్-1 జగిత్యాలలో ప్రముఖ స్వాంతంత్ర్య సమరయోధుడు భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖమంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 134వ జయంతి పురస్కరించుకొని మైనార్టీ వెల్ఫేర్ డే.నేషనల్ ఎడ్యుకేషన్ డే వేడుకలను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం వివిధ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులను సన్మానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన యోధుడు అబుల్






కలాం ఆజాద్ విద్య మంత్రిగా చేస్తూ విద్య అభివృద్ధికి కృషి చేశారని అన్నారు.అయినా స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇన్ని దశాబ్దాలలో సైతం అందరికీ ప్రైమరీ విద్య అందించక పోవడం చాలా బాధాకరం అని అన్నారు.కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఎస్సీ,బిసి,మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందిస్తున్నారని అన్నారు.నేటి బాలలే రేపటి పౌరులు అనే దానికి అనుకూలంగా వారిలో కులమత భేద అభిప్రాయాలు లేకుండా మైనార్టీ పాఠశాలలో 25 శాతం హిందూ విద్యార్థులకు,ఎస్సీ పాఠశాలలో 25 శాతం ఇతర కులాల వారికి అవకాశం కల్పించారని,విద్యార్థులతో ఐక్యత భావం పెంపొందే దిశగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రణాళిక రూపొందించారని అన్నారు.విద్య ద్వారానే అనుకున్న లక్ష్యాలను సాధించే అవకాశం ఉందని అన్నారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా రెసిడెన్షియల్ పాఠశాలలో ఆంగ్ల మధ్యమం ప్రవేశపెట్టిమాని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు బద్దం లతజగన్,పంబాల రామ్‌కుమార్,ఆర్ఎల్‌సి డా.సయ్యద్ హామీద్,ప్రిన్సిపల్ మహేంధర్, నాయకులు అమీన్ ఉల్ హాసన్, రిజ్వాన్, అతెమ్మద్ ఉల్హక్, ఫిరోజ్, అహమ్మద్, జమ్ము, విద్యార్థి విభాగం అధ్యక్షులు యం.ఎ అరిఫ్, అధ్యాపకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్వానం కాదు... అవమానం

**- సింగరేణి ప్రైవేట్ ఆపుతారా ? - రాజీవ్ హైవేను జాతీయ హైవేగా ప్రకటిస్తారా ?**
**- కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా కల్పిస్తారా ?**
**- అహంకారంతో విర్రవీగుతున్న భాజాపా తగిన మూల్యం చెల్లిస్తుంది**
**- ప్రధాన మంత్రి పర్యటనపై నిప్పులు గక్కిన టిఆర్ఎస్ విప్ బాల్క సుమన్**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర ప్రజల పట్ల, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆయన అడ్డుగోడలా ఉన్నారని టిఆర్ఎస్ పార్టీ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శనివారం గోదావరిఖని-రామగుండం వస్తున్న సందర్భంగా ఆయన గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) ప్రారంభోత్సవానికి వస్తున్న ఆయన కనీసం తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు కనీసం ప్రజాస్వామ్య బద్ధంగా ఆహ్వానించలేదని తెలిపారు. గతంలో కూడా హైదరాబాద్ వచ్చిన రెండు సందర్భాలలో కూడా నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను అవమానాలు చేశారని ఆయన పేర్కొన్నారు. అహకారంతో విర్ర వీగుతున్న భాజాపా అంతకు అంతా మూల్యం చెల్లించాల్సి ఉంటుందని బాల్క సుమన్ హెచ్చరించారు. కరోనా మహమ్మారి విపరీతంగా ఉన్న సమయంలో భారత్ బయో టెక్నాలజీ వ్యాక్సిన్ విడుదల చేసిన సమయంలో హైదరాబాద్ చ్చిన సందర్భంలో గానీ మరో సందర్భంలో కూడా ముఖ్యమంత్రి కాదు తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు కోట్ల మంది ప్రజలను అవమానించినట్లుగానే భావిస్తున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గొప్ప ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర గలిగిన కెసిఆర్‌ను ఇవ్వాల మురిసిపోతున్న బిజెపి నాయకులారా ఇందుకు తగిన ప్రతిఫలాన్ని తెలంగాణ ప్రజల నుంచి ఎదుర్కొన తప్పదని అన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలను పరిష్కరించకుండా తెలంగాణ అభివృద్ధికి అడ్డుగోడలా ఉంటున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమానికి రేపు ఏమి వరాలు ప్రకటిస్తారని నాలుగు కోట్ల మంది ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. సింగరేణి కాలరీస్ సంస్థను ప్రైవేట్ పరం చేయమని చెపుతారా ? సింగరేణి కార్మికులకు ఆదాయం పన్ను మినహాయింపు చేస్తారా ? బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారా ? గిరిజన విశ్వ విద్యాలయం ఇస్తారా ? ఇలా ఎన్నో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి రావడం లేదు, కేవలం ఆర్ఎఫ్‌సిఎల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం పేరు తెలంగాణలో రాజకీయం చేయడానికి వస్తున్న నరేంద్ర మోడీని ప్రజలు తిరస్కరిస్తారని ఆయన అన్నారు. ఈ విలేకుల సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు బోర్లకుంట వెంకటేష్ నేత, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, బాలరాజ్‌కుమార్, కవిత సరోజిని, కల్వచర్ల క్రిష్ణవేణి, టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, టిఆర్ఎస్ నాయకులు చెరుకు బుచ్చిరెడ్డి, జెవి రాజు తదితరులున్నారు.

# దళిత జర్నలిస్టులకు దళిత బంధు అమలుకు కృషి

**- దళిత జర్నలిస్టుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా**
**- రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్**
**- తెలంగాణ ఎస్‌సి, ఎస్‌టి వర్కింగ్ అసోసియేషన్ ఆవిర్భావ సభ**

**కరీంనగర్, ప్రభాత వార్త:** దళిత జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని వర్తింపచేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ దళిత జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కరీంనగర్ ఫిలిం భవన్‌లో తెలంగాణ ఎస్‌సి, ఎస్‌టి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆవిర్భావ సభ రాష్ట్ర అధ్యక్షులు కటుకూరి మల్లేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ ఆవిర్భావ సభకు ముఖ్య అతిధిగా హాజరైనా బండ శ్రీనివాస్ మాట్లాడుతూ... దళిత జర్నలిస్టులు సమాజంలో ప్రజల సమస్యల మీద అనేకమైన వార్తలు రాసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా వృత్తి రీత్యా దళిత జర్నలిస్టులు అనేక ఏళ్ళుగా ఆర్థికంగా వెనుకబడి సమస్యలు ఎదుర్కొంటున్నట్లుగా నాకు గతంలో అనుభవం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో దళిత ప్రజలకు వారి అభివృద్ధికి అనేకమైన సంక్షేమ పథకాన్ని అమలు చేస్తున్నారని ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా 10 ఉచిత సబ్సిడీలో రుణాలు ఇస్తున్నారని తెలిపారు. దళిత ప్రజల మాదిరిగానే దళిత జర్నలిస్టుల అభివృద్ధి కోసం దళిత బంధు అమలు చేయాలని జర్నలిస్టులు కోరడం సమూచితమే అని అన్నారు. వారు నా దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు గొంతెమ్మ కోరికలు కాదని న్యాయమైన డిమాండ్లు అని అన్నారు. రాష్ట్రంలో తెలంగాణ ఎస్‌సి, ఎస్‌టి వర్కింగ్ జర్నలిస్టల అసోసియేషన్ ఏర్పడడం సంతోషంగా ఉందని తెలిపారు. దళిత జర్నలిస్టల సమస్యలను సిఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఒక ఐక్యత కోసం ఎస్‌సి, ఎస్‌టి వర్కింగ్ జర్నలిస్టల అసోసియేషన్ ఏర్పడడం మంచి పరిణామమని సంతోషంగా ఉందన్నారు. దళిత జర్నలిస్టలు సమాజంలో అనేకమైన సమస్యలపై వార్తలు రాసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నారని ఉన్నతమైన వృత్తి నిర్వహిస్తున్నారని తెలిపారు. అటువంటి దళిత జర్నలిస్టలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిస్తుందని తెలిపారు. ఈ ఆవిర్భావ సభలో తెలంగాణ ఎస్‌సి, ఎస్‌టి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కటుకూరి మల్లేష్, రాష్ట్రప్రధాన కార్యదర్శి అరెల్లి మల్లేష్, రాష్ట్ర నాయకులు లక్ష్మిరాజం, బందెల రాజశేఖర్, మల్యారి కమల్, గుగ్గిళ్ళ ఉదయ్, గంగారం, లాలయ్య, సంజీవ్, దుర్గం నాగేష్, వేణు కుమార్, కనకం రమేష్, ఇల్లంత కుంట శ్రీనివాస్, జెజ్జాల ప్రభాకర్, దుర్గం మల్లేష్, బందెల శ్రీనివాస్, జిలకర రమేష్, వివిధ జిల్లాల నుండి దళిత జర్నలిస్టలు పాల్గొన్నారు.




# దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్**



**ముత్తారం, ప్రభాతవార్త:** దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. సింగల్ విండో ఆధ్వర్యంలో మండలంలోని లక్కారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ శుక్రవారం ప్రారంభించారు. అదేవిధంగా సర్వారం, పారుపల్లి, ముత్తారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగల్‌విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్, సింగ్ విండో వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి తదితరులున్నారు.

# తెలంగాణ అభివృద్ధిలో వెనుకంజ

- రాష్ట్రంలో సమస్యలు ప్రధానికి తెలపని సిఎం కేసీఆర్
- రాష్ట్ర సమ్యసలు మోడీ దృష్టికి తీసుకెళ్లి ప్రజల హక్కులు కాపాడాలి
- పిఎం మోడీ మెప్పు కోసం మొన్న మద్దతు... నేడు దూరం
- కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో రాష్ట్రం అప్పుల ఉబిలోకి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మొన్నటి వరకు ఎన్డీఏ ప్రవేశపెట్టిన నల్ల చట్టాలను సైతం టిఆర్ఎస్ మద్దతు తెలిపిందని,రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించి రాజకీయ లబ్ధియే ధ్యేయంగా వ్యవహరిస్తూ పిఎం మోడీని సిఎం కెసిఆర్ విభేదిస్తూ రాష్ట్ర ప్రజల హక్కులను కాల రాస్తున్నారు అని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి విమర్శించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నల్ల చట్టాలకు మద్దతు ఇచ్చింది మీరు కాదా,రాష్ట్ర సమస్యలు పిఎం మోదీ దృష్టికి తీసుకెళ్లి ఎందుకు నివేదించడం లేదు అని జీవన్‌రెడ్డి ప్రశ్నించారు.బిజెపి పాలనలో అటల్ బిహారి వాజ్‌పేయి హయాంలో రామగుండం ఎరువుల కర్మాగారాన్ని మూసివేశారు.యూపీఏ పాలనలో సోనియాగాంధీ చొరవతో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ జార్ఖండ్, ఒరిస్సా, రామగుండం ఎరువుల కర్మాగారాలను పునఃప్రారంభించేందుకు చర్యలు చేపట్టి, ఆర్థిక వనరులు సమకూర్చారు. యూపిఏ నిర్ణయం అమలులో భాగంగా 2016లో ఎరువుల కార్మగారానికి శంకుస్థాపన చేశారన్నారు.తెలంగాణలో ఉపాధి కల్పన కేంద్రంగా ఐటీఐఆర్‌ను సోనియాగాంధీ చొరువతో ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.ఎపి రాష్ట్ర పునర్ నిర్మాణం చట్టంలోని హక్కులను సైతం పొందడంలో సిఎం కెసిఆర్ చొరవ చూపడం లేదని ధ్వజమెత్తారు.రాష్ట్ర పునర్ నిర్మాణం చట్టంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ వ్యయంతో 4000ఎండబ్ల్యూ ఏర్పాటు చేయాల్సి ఉండగా,2016లో ప్రధానమంత్రి మోడీ 1600ఎండబ్ల్యూకు శంకుస్థాపన చేశారని అన్నారు.మోడీ మెప్పు కోసం రాష్ట్ర ప్రజల హక్కులు ఫణంగా ప్రధానమంత్రి మోడీకి సిఎం కెసిఆర్ రాష్ట్ర హక్కులను నివేదించకుండా ఫణంగా పెడుతున్నారని జీవన్‌రెడ్డి ధ్వజమెత్తారు.మోడీ మొప్పు కోసం ఎన్డీఏ ప్రవేశపెట్టిన నల్ల చట్టాలను సైతం మద్దతు తెలిపారని అన్నారు.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టతో రాష్ట్రం అప్పు ఊబిలోకి కూరుకుపోయిందని అన్నారు.అవకాశం సద్వినియోగం చేసుకోక రాజకీయంగా ఎన్ని విభేధాలు ఉన్నా,రాష్ట్ర ప్రజల సంక్షేమం,అభివృద్ధికోసం పని చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.రాజీవ్ రహదారి 8 లైన్ల రోడ్డుగా మార్చాలి,హైదరాబాద్ నుండి రామగుండం వెళ్లేందుకు రాజీవ్ రహధారినీ 8 లైన్ల రోడ్డుగా మార్చాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.అల్వాల్ నుండి జూబ్లిస్టేషన్ వరకు ఫ్లైఓవర్ నిర్మించాలని అన్నారు. కృష్ణ జలాల్లో వాటా పొందడంలో సైతం కెసిఆర్ చొరవ చూపకపోవడంతో కృష్ణ నీటిపై ఆధారపడి నిర్మిస్తున్న ప్రాజెక్టులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజలు సిఎం కెసిఆర్‌కు కట్టబెట్టిన అధికారాన్ని సద్వినియోగం చేసుకొని ఇకనైనా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇవ్వాలని మోడీ దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు,పిసిసి సభ్యులు గిరినాగభూషణం,జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మన్సూర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్‌బాబు,జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గుండ మధు, పట్టణ యూత్ అధ్యక్షుడు భీరం రాజేశ్, గంగారెడ్డి, పోచన్న, మైపాల్, రజినీకాంత్ వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవాలి : డిఎన్.ప్రసాద్

- భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాలి : కొండయ్య



**రామగిరి, నవంబర్11, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాకు నిర్ధేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో రక్షణతో అధిగమించాలని అడ్వైజర్ మైనింగ్ డిఎన్.ప్రసాద్, ప్రాజేక్టు అండ్ ప్లానింగ్ కే.కొండయ్యలు అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే శుక్రవారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2, ఏపిఎల్లో పర్యటించారు. అనంతరం ఓసిపి2 ఉపరితల గనిలో, ఏఎల్‌పిలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తిని, ఓబి తొలగింపు పనులను వ్యూపాయింట్ నుంచి ఆర్జీ3 ఏరియా జీయం తన్నీరు వెంకటేశ్వరరావు, ఏపిఎ జీయం ఎన్‌వికె శ్రీనివాస్‌లతో కలిసి అడ్వైజర్ మైనింగ్ డిఎన్.ప్రసాద్, ప్రాజేక్టు అండ్ ప్లానింగ్ కే.కొండయ్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాకు నిర్ధేశించిన లక్ష్యాలను భారీ యంత్రాలను వినియోగింస్తూ లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకొవాలన్నారు. రాబోయ్యే రోజుల్లో ఏరియా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొందించుకుంటూ ముందుకెళ్లాలన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో ఉత్పత్తి, లక్ష్యాలను చేరుకున్న వివిధ అంశాలకు సంబంధించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వారి వేంట ఆర్జీ3, ఏపిఎల జీయంలతో పాటు ఓపిసి2, ఏఎల్‌పి పిఒలు మచ్చ్యగరి నరేందర్, కొలిపాక నాగేశ్వర్ రావు, సీనియర్ సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మినారాయణ, ఓపిసి2, ఏఎల్‌పి పిఈలు నాగరాజు, రఘురాం, ఐఈడి డిజీయం చంద్రశేఖర్, మేనేజర్లు రామారావు, తిరుపతి, సర్వే అధికారి లక్ష్మి, రాజు, తదితరులున్నారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాల మానకొండూరు బాయిస్‌లో దేశ తోలి విద్యశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని మైనార్టీ సంక్షేమ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మైనార్టీ గురుకులాల జిల్లా అకాడమిక్ కో ఆర్డినేటర్ మొహమ్మద్ మేరాజ్ హజరయ్యారు. ముందుగా కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ... దేశంలో సమగ్ర విద్యా విధాన రూపకల్పనకు కలాం పునాదులు వేశారన్నారు. బ్రిటీష్ పాలనలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైనా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, సంగీతం, సాహిత్యాల వికాసానికి చేయూతనిచ్చారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం







విద్యార్థులకు గుణాత్మక విద్యా అందించే లక్ష్యంతో ప్రభుత్వం గురుకులాలను ప్రారంభించిందని, గురుకులాల ద్వారా ప్రతి విద్యార్థిపై ఏటా రూ. లక్ష వరకు ఖర్చు చేస్తుందని వివరించారు. ప్రిన్సిపాల్ సంపతి మాట్లాడుతూ... మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య సమరయోధుడు, పాత్రికేయుడు, సంఘ సంస్కర్త, విద్యా ద్వారా సరికొత్త దేశాన్ని నిర్మించాలని ఆయన భావించారని తెలిపారు. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు కూడా చేశారన్నారు. దేశంలో విద్యతో పాటు సాంస్కృతిక కార్యకలాపాలను ప్రోత్సహించడానికి ఆజాద్ ప్రయత్నించారని, 14 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు పిల్లలకు ఉచితంగా చదువు చెప్పించాలని, తప్పనిసరి ప్రాథమిక విద్యను అమలు చేయించాలని నిర్ణయించారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అతిధులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ తాజోద్దిన్, పాఠశాల, కళాశాల కో ఆర్డినేటర్లు వేణుగోపాల్ రెడ్డి. బి. శైలజ, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విజన్ బిల్డింగ్ నిర్వహణపై శిక్షణా కార్యక్రమం

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** శుభోదయ మండల సమాఖ్య ముస్తాబాద్ ఆధ్వర్యంలో మోడల్ మండల సమాఖ్య విజన్ నిర్మాణ నిర్వహణలో భాగంగా చివరిరోజు గ్రూపులుగా విభజించి విభాగాల వారీగా జిల్లా అధికారులు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో గౌతంరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంఘంలో ఆక్టీవ్‌గా ఉన్న విద్యావంతులైన మహిళలు ఆ సంఘంలోని నిరక్షరాస్యులైన సభ్యులను విద్యావంతులను చేయాలన్నారు. ఆరోగ్యం పెంపొందించుకోవడానికి పౌష్టికాహారం తీసుకోవాలని, రసాయనాలు మందులు లేని కూరగాయలు ఆకుకూరలు పండించుకోవాలని, అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలని, కుటుంబ సభ్యులు బయట కల్తీ ఆహారం తీసుకోకుండా చూడాలని తెలుపడం జరిగింది. పెద్ద మొత్తాలలో తీసుకుంటున్న స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ, గ్రామ, మండల సమాఖ్య ద్వారా పొందుతున్న ఋణాలను వ్యాపారాల ఏర్పాటు అభివృద్ధికి, పేపర్ ప్లేట్లు, చేతి సంచులు, అగరబత్తిలు, సిమెంట్ గాజులు, ఇటుకలు, ఆహార ఉత్పత్తుల తయారీ లాంటి యూనిట్లు పెద్ద ఎత్తున నెలకొల్పాలన్నారు. సభ్యుల కుటుంబాలలో చదువు ఆపేసిన నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్య, నైపుణ్యేతర రంగాలలో శిక్షణ ఇప్పించి ఉద్యోగాలు ఇప్పించాలన్నారు. మద్యపానం, గృహహింస, లైంగిక వేధింపులు, కుల వివక్షలాంటి సామాజిక అంశాల నిర్మూలనకు ప్రణాళిక చేసుకోవాలన్నారు. అన్ని రకాల పెన్షన్, రేషన్ కార్డు, జాబ్ కార్డు లాంటి ఎంటైటిల్ మెంట్స్ పొందలేకపోతున్న అర్హులను సంఘ స్థాయిలో గుర్తించి గ్రామ పంచాయతీ సమన్వయంతో వారికి అందించాలన్నారు. అన్ని రకాల ప్రభుత్వ సంస్థలతో అనుసంధానం కలిగి ఉండాలన్నారు. అన్ని అంశాలలో రాబోయే ఐదు సంవత్సరాలలో సంపూర్ణాభివృద్ధితో మోడల్ మండల సమాఖ్య కల సాకారం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోత్గల్ సర్పంచ్ గౌతంరావు, ఉపసర్పంచ్ మంజుల, రమేష్ డిపిఎంలు సుధారాణి, నర్సయ్య, పద్మయ్య, ఏపీవో పాపారావు, ఏపీఎంలు రాకేష్, జయసుధ, వాణిశ్రీ, శ్రీనివాస్, రాజేశం, సిబివో ఆడిటర్లు హరికృష్ణ, రాజు, ఆంజనేయులు, మండల సమాఖ్య ఓబీలు వనజ, సునీత, దేవిక, సీసీలు లక్ష్మణ్, శోభన్, రమేష్, పద్మ, లీలారాణి, పద్మ, రాజ్యలక్ష్మి, సరోజన, ఎంఎస్‌ఏ సునీత, ఆపరేటర్ భాగ్య, వీవోఏలు, సీఏలు, గ్రామ మహిళా సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల తనిఖీ

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల నోడల్ అధికారి బోయినపల్లి తిరుపతి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల ప్రత్యక్ష బోధన, విద్యార్థుల ప్రగతిని, సామర్థ్యాలను పరిశీలించారు. తదనంతరం మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలైన చదవడం రాయడం రావాలని, సింగిల్ డిజిట్ కూడిక, తీసివేత, గుణఖార, భాగాహారాలు రావాలని, ఉపాధ్యాయులు పీరియడ్ ప్రణాళిక, బోధనలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తప్పకుండా ఉపయోగించాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఎఫ్‌ఎల్‌ఎన్ మాడ్యుల్ తప్పకుండా చదివి అవగాహనలో ఉండాలని, ఎఫ్‌ఎల్‌ఎన్ మాడ్యుల్లో ఉన్న సోపానాల ప్రకారం తరగతి గదిలో బోధన చేయాలని, ప్రతి బోధనా అంశానికి చెందిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తయారు చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు రోజూవారీ బోధనలో భాగంగా ఆరోజు బోధించవలసిన సూక్ష్మ సామర్థ్యం ఎంపిక చేసుకోవాలని, ఆ సామర్థ్యాన్ని బోధించడానికి పీరియడ్ ప్లాన్ చేసి ప్లాన్ ప్రకారం ఉన్న కృత్యాలను చేయడానికి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ సిద్దంగా



ఉంచుకోవాలన్నారు. విద్యార్థులను కృత్యాలలో భాగస్వామ్యం చేయడం ద్వారా బోధించవలెనని, తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు తన తరగతి గది బోధనలు మార్చుకోవాల్సిందిగా ఆదేశించి విద్యార్థుల ప్రగతికి నాణ్యమైన బోధనను ఉపాధ్యాయులు అందించాలని విద్యార్థుల విద్యాప్రగతికి బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో లబ్ధిదారులకు



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నల్లగొండ ప్రవీణ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మిట్టపల్లి జవహర్‌రెడ్డి, రాంరెడ్డి, గడ్డం అజయ్, నాగసాని రాజశేఖర్, శ్రీకాంత్, హరీష్, పాల్గొన్నారు.

## గిరిజన మహిళ డిగ్రీ కళాశాలలో పుస్తక ప్రదర్శన, వ్యాసరచన పోటీలు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన మహిళ డిగ్రీ, ఫైన్ ఆర్ట్ ్స కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని పుస్తక



ప్రదర్శన, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ సుధా సింధు మాట్లాడుతూ విద్య యొక్క గొప్పతనాన్ని, విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుధా సింధు, ఉపాధ్యాయులు, లైబ్రేరియన్ వి.రజిత, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేసిన ఆర్కమిత్ర ఫౌండేషన్

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

జాతీయ విద్యాదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్కమిత్ర ఫౌండేషన్ సభ్యులు అందజేసిన 20 వేల రూపాయల విలువైన, టై, బెల్టులను తంగళపల్లి మండలంలోని నేరెళ్ల ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ బొబ్బల మంజుల మల్లేశం చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులకు టై బెల్టులు అందించిన డాక్టర్ బచ్చు అనిల్ కుమార్, అరవింద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజుల మల్లేశం, ఎంపిటిసి మీసాల కళ కృష్ణ, ఆర్కమిత్ర ఫౌండేషన్ చైర్మన్ అరవింద్, యస్ఎంసి చైర్మన్ నారాయణ, చంద్రం, వైస్ చైర్మన్ పల్లె సరోజన, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుబ్బాక ప్రభాకర్, ఉపాధ్యాయులు గుండెల నర్మద, సతీష్, హాఫీజ, స్వప్న, లతిక, అంగన్వాడీ టీచర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.



## కొండాపూర్‌లో రైతుల ధర్నా

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మండలంలోని కొండాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోసిన రైతులు గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద సుమారు గంటపాటు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. మొదటి తూకం వేసిన ధాన్యం ప్రకారమే చివరి రైతు ధాన్యం కొనుగోలు వరకు అలాగే కొనసాగాలని తాలు తరుగు పేరుతో రైతులను ఇబ్బందిపెట్టవద్దని రైతులు వడ్లను జాలి పట్టమని మిల్లర్లతో ముందే మాట్లాడి రైతులకు పూర్తి సమాచారం ఇచ్చాకే కొనుగోళ్లు ప్రారంభం చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పుడే చైర్మన్, డైరెక్టర్స్, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అయినా ఇప్పుడు కొనుగోలు సెంటర్లో జాలి పట్టని వారికి ఒక రకంగా పట్టిన వారికి ఒకరకంగా తూకం వేస్తూ మిల్లుకు తరలిస్తే మళ్ళీ అక్కడ క్వింటాల్‌కు కిలో రెండు కిలోలు తరుగు పేరుతో మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారని రైతులు ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక ్తం చేశారు. రైతులతో చైర్మన్, సీఈవోతో మాట్లాడిన నాయకుడు కరుణాకర్ రైతులతో మాట్లాడుతూ 42 కిలోల 300 గ్రాముల తూకం పెట్టండి జాలి పట్టకున్న ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకుంటారని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు చిగురు వెంకన్న ముదిరాజ్, తెరాస ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నాగెల్లి దేవయ్య, అయినేని నారాయణరెడ్డి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు క్యారమ్ రాజు, అనిల్ కుమార్, బిజెపి మండల అధికార ప్రతినిధి గుడికందుల మహేందర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం అధ్యక్షుడు బండి ఆదర్శ్ పటేల్, కొండాపూర్ బీజేవైఎం అధ్యక్షులు తాటిపెల్లి ప్రణీత్‌రెడ్డి, సుతారి దేవయ్య, శనిగారం కిషన్, చిగురు దేవేందర్ ముదిరాజ్, అయినేని అంజిరెడ్డి, ఎక్కల్దేవి మల్లయ్య, ఎండీ నవాబ్, పర్శరాములు, రాజ మల్లయ్య, మానుక మల్లేష్, చిగురు నర్స య్య, గణాది ఆశాలు, చిగురు రాజనర్సు, సర్ధాని శంకరి, పాల కేంద్రం చైర్మన్ గంధం మల్లయ్య, ఎర్రెల్లి బాబు, సుతారి కిషన్, మూడపెల్లి రాజు, పెండ్యాల జగదీశ్వర్‌రెడ్డి, గుడికందుల భాస్కర్‌రెడ్డి, సర్దని సాయి, కర్రోల నవీన్, కిషన్, నాగెల్లి సతీష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

**చందుర్తి, ప్రభాతవార్త :**

చెకుముకి సైన్స్ సంబరాలు 2022లో భాగంగా చందుర్తి మండల ఎన్గల్ పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్‌ను శుక్రవారం ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. జనవిజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు పారం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా సమాజంలో శాస్త్ర ప్రచారం, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం బాధ్యతగా తీసుకొని అవిరాల కృషి చేస్తున్నటువంటి జన విజ్ఞాన వేదికను భారత ప్రభుత్వం శాస్త్ర సాంకేతిక విభాగం సైన్స్ ప్రచారం అత్యున్నత పురస్కారాన్ని అందించిందన్నారు. అదేవిధంగా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా ప్రతి సంవత్సరం చెకుముకి టాలెంట్ టెస్ట్ అనేది 8వ తరగతి 9వ తరగతి పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపిక విధానం తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియంలో వేర్వేరుగా అనగా తెలుగు మీడియంలో ఎనిమిదో తరగతిలో ఒకరిని తొమ్మిదో తరగతిలో ఒకరిని పదవ తరగతిలో ఒకరిని మొత్తం ముగ్గురిని అదేవిధంగా ఇంగ్లీష్ మీడియం నుండి ముగ్గురిని ఎంపిక చేసి మండల స్థాయిలో పోటీలో పాల్గొనవలసి ఉంటుందని, మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన తెలుగు మీడియం ముగ్గురు విద్యార్థులు, ఇంగ్లీష్ మీడియం ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయిలో కూడా పోటీల్లో పాల్గొనవలసి ఉంటుందన్నారు. పరీక్షల తేదీలు పాఠశాల స్థాయి నవంబర్ 18, మండల స్థాయి నవంబర్ 22, జిల్లా స్థాయి నవంబర్ 26, రాష్ట్ర స్థాయి డిసెంబర్ 9, 10, 11 తేదీల్లో రాజన్న సిరిసిల్లలోని రంగినేని సుజాత మోహన్‌రావు ఎడ్యూకేషనల్ చారిటబుల్ ట్రస్టు సిరిసిల్లలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లాక్య, గంగా, యోగేందర్, కవిత, తిరుపతి, మల్లేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అవినీతి రాజకీయాలకు కాపు కులాన్ని తాకట్టు పెట్టొద్దు

### -మున్నూరుకాపు నాయకులు నామాల శేఖర్

**వేములవాడ, ప్రభాతవార్త :**

అవినీతి రాజకీయాలకు కాపు కులాన్ని తాకట్టు పెట్టొద్దు అని మున్నూరుకాపు నాయకులు నామాల శేఖర్ అన్నారు. వేములవాడ పట్టణంలో గురువారం రోజున తెరాస పార్టీలో ఉన్న మున్నూరు కాపు నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ రాకను అడ్డుకోవడాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం వేములవాడలో పలువురు మున్నూరుకాపులు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చందుర్తి మండల మున్నూరుకాపు సంఘం ప్రధాన కార్యదర్శి పొంచెట్టి రాకేష్, నామాల శేఖర్‌లు మాట్లాడుతూ అవినీతి, అక్రమంగా సంపాదించిన వ్యక్తుల మీద ఈడీ దాడులు చేస్తే మీకు వచ్చిన ఇబ్బంది ఏంటని, మీ స్వార్థం కోసం మున్నూరుకాపు కులం పేరు అడ్డుపెట్టుకుంటే సహించేది లేదన్నారు. బండి సంజయ్ మీద దాడులు చేసినప్పుడు ఎక్కడున్నారని ప్రశ్నించారు. రైతుల కోసం 6500 కోట్లతో మోడీ ఎరువుల కర్మాగారాన్ని పునరుద్ధరణ చేస్తే మీరు అడ్డుకుంటారా అని మండిపడ్డారు. మంచి పనికొరకు ప్రధాని వస్తే అడ్డుకుంటున్న మీ చర్యను చూసి యావత్ మున్నూరుకాపు సమాజం సిగ్గుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరకాపులు పిన్నింటి హన్మాండ్లు, పెరుక గంగరాజు, సగ్గు రాహుల్, ఎడ్ల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



## అనంతపల్లిలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం అనంతపల్లె గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సర్పంచి ఐతం దేవేంద్ర అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ బాలల పరిరక్షణ కమిటీ సభ్యులకు శిక్షణ ఇచ్చారు. 0 నుండి 18 సంవత్సరాలలోపు పిల్లల యొక్క సమస్యల గురించి సమావేశంలో చర్చించారు. బాల్య వివాహాలను అరికట్టాలని, పిల్లలపై అత్యాచారాలు, అక్రమ దత్తతని అడ్డుకోవాలని, భిక్షాటన చేయు పిల్లలు ఇంకా ఏవిధమైన పిల్లల సమస్యలు ఉన్నా ఈ కమిటీ పరిష్కరించుకోవాలని లేనిచో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. బాలల హక్కులను రక్షించడం, గ్రామాన్ని బాలల స్నేహపూరిత గ్రామంగా తీర్చిదిద్దడమే ఈ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశమని సామాజిక కార్యకర్త విజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

మల్యాల, ప్రభాత వార్త:
మల్యాల మండలం లంబాడిపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో



శుక్రవారం రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ సాగు వల్ల కలిగే లాభాలను, సాగు పద్ధతులను ఉద్యానవన శాఖ విస్తరణ అధికారి నిమ్మ అనిల్ కుమార్ వివరించారు. రైతులు పంటల మార్పిడితో అధిక లాభాలు పొందాలని అందులో భాగంగానే ప్రభుత్వం ప్రత్యేకించి ప్రోత్సాహిస్తుందని,రైతులు సాగు చేసుకునేందుకు ముందుకు రావాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారి మంజుల కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, ప్రభాత వార్త:
మల్యాల, మద్దుట్ల 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లో శనివారం మరమ్మత్తు పనులు చేపట్టనున్నందున పలు గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది మల్యాల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ కొమ్ముక మలేశ్వర్, రామన్నపేట విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ వలబోజు శ్రీనివాస్‌లు వేర్వేరు ప్రకటనలో తెలిపారు. మల్యాల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మల్యాలతో పాటుగా ముత్యంపేట, నూకపల్లి, రాజారం గ్రామాలలో, మద్దుట్ల సబ్ స్టేషన్ పరిధిలోని గొర్రె గుండం, రామన్నపేట, నూకపల్లి, గొల్లపల్లి, మద్దుట్ల గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని వారు తెలిపారు. విద్యుత్ సరఫరాలో కలుగు అంతరాయానికి ఆయా గ్రామాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

## అగ్ని బాధిత కుటుంబాలను పరామర్శించిన జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు

జమ్మికుంట, ప్రభాత వార్త:
మున్సిపల్ పరిధిలోని మేదరివాడలో నివసిస్తున్న మొలుగూరి మధునమ్మ, వీణవంక రమ ఇండ్లు గత 16 రోజుల క్రితం తెల్లవారుజామున అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ గురువారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... అగ్ని ప్రమాదం జరిగి 16 రోజులు కావస్తున్న ఇంత వరకు నాయకులు కానీ అధికారులు కానీ స్పందించకపోవడం బాధాకరమన్నారు. మనం కోరుకున్న బంగారు తెలంగాణ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. తక్షణమే రెండు కుటుంబాలకు ఇండ్లు నిర్మించి ఇచ్చి వారికి పునరావసం కల్పించి తగు న్యాయం చేయాలని సిఎం కేసీఆర్ కు కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్‌వి. కర్ణన్‌లకు చేతులు జోడిచ్చి దండం పెట్టి కోరుతున్నానని అన్నారు.



## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:
భారత దేశ మొదటి విద్యశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ విద్యా దినోత్సవం



సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ముఖ్య అతిథిగా హజరై టిఎమ్ఆర్ఎస్‌జేసి మైనార్టీ గర్ల్స్ పాఠశాలలో శుక్రవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ... మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సమ్మయ్య, ఇంద్ర సాగర్, సర్పంచ్ కొడిగుటి శారద ప్రవీణ్, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రణతి, జయ్, కౌన్సిలర్స్ దిడ్డి రాము, గాజుల భాస్కర్, నాయకులు బచ్చు శివ శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 26వ వార్డులో సుమారు 20 లక్షల



రూపాయలు అంచనా వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ దిడ్డి రాము, కౌన్సిలర్ గాజుల భాస్కర్, నాయకులు బచ్చు శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్

జమ్మికుంట, ప్రభాత వార్త:
జమ్మికుంట పట్టణంలోని మేదరివాడలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా నాలుగు ఇండ్లు కలిపోగా శుక్రవారం బిజెపి జాతీయ నేత హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అగ్ని ప్రమాద బాధితుల ఇండ్లకి వెళ్ళి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు వివరిస్తూ బోరున విలపించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్, బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి నాయకులు ఎండి. నసీరోద్దిన్, ఒగ్గు హరీష్, కంకణాల సురేందర్ రెడ్డి, ఎండి. షఫీఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహన ఉండాలి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:
మండల పరిధిలోని నుస్తులాపూర్ గ్రామంలో సర్పంచ్ రావుల రమేష్ అధ్యక్షతన న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవా సదన్ సీనియర్ న్యాయవాది పొన్నం రజిత మాట్లాడుతూ.... గృహ హింస




నిరోధక, కార్మిక చట్టాలు, సివిల్ కోర్టు కేసులు, బాల్య వివాహాలు నిరోధక చట్టాలు, పోక్సో చట్టాలు వివిధ న్యాయ సేవా చట్టాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ రావుల రమేష్ మాట్లాడుతూ... గ్రామస్థులు అందరూ న్యాయ స్థానాలు, చట్టాలు అమలు వాటి వినియోగం వాటి అవసరం గూర్చి తెలుసుకోవాలని సూచించారు. 18 ఏండ్ల లోపు బాలలకి ఎలాంటి సమస్యలు వచ్చిన, చూసిన చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కి కాల్ చేసి చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ 1098 జిల్లా సభ్యులు కుమారస్వామి, పిల్ వి. విశాలి, పంచాయితీ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, లా విద్యార్థి సాయి చరణ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దళిత బంధు వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ

వీణవంక, ప్రభాత వార్త:
వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామానికి చెందిన శ్యామ్‌తో పాటు మరో



ఐదుగురికి దళిత బంధు ద్వారా 56 లక్షల విలువ గల టిప్పర్ మంజూరీ కాగా శుక్రవారం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హజరై వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, సర్పంచులు నీల కుమార్, విజయ లక్ష్మణ్, ఉప సర్పంచ్ భాను చందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సభను విజయవంతం చేయాలి

### - బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ

వేములవాడ, ప్రభాతవార్త :
రామగుండంలో ఎరువులు కెమికిల్‌స లిమిటెడ్ ఫ్యాక్టరీ ప్రారంభానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేసు_న్న సందర్భంగా మోడీ సభలో రైతులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటూ తక్కువ ధరలకు ఎరువులు అందిస్తూ అన్ని రకాలుగా రైతులకు అండగా ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ సభలో ప్రజలతో పాటు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు, చందుర్తి మండల అధ్యక్షులు రాకేష్, పిన్నింటి హన్మాండ్లు, ఎడ్ల కమలాకర్, శేఖర్, రాహుల్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

బోథ్, ప్రభాతవార్త:
మండలంలోని కరత్వాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో దక్కన్



గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రాథోడ్ ప్రహ్లాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్సూరెన్స్ క్రాప్ లోన్ గురించి గ్రామస్తులకు వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సింధు, ఐకేపీ సీసీ గంగాధర్, పంచాయతీ కార్యదర్శి సమ్రీన్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగారాణి తదితరులు పాల్గొన్నారు.

## సహాయం కోసం తల్లడిల్లుతున్న తల్లిబిడ్డలు

బోథ్, ప్రభాతవార్త:
మండలంలోని కండిపల్లి గ్రామానికి చెందిన రాథోడ్ అనిల్(35) అనే వ్యక్తి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబానికి పెద్ద దిక్కు లేకపోవడంతో దిక్కు తోచని స్థితిలో అతని భార్య రాథోడ్ అనిత, ఇద్దరు పిల్లలు అంకిత, నిషాలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. ఉండడానికి నిలువు నీడ లేకుండా పోయిందని దాతలు



ఎవరైనా ఉంటే పెద్ద మనస్సుతో తమను ఆదుకోవాలని ఎదురు చూపులు చూస్తున్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని కరత్వాడ గ్రామంలో శుక్రవారం ఆయిల్ ఫామ్సాగు చేయడం గురించి వ్యవసాయ విస్తరణాధికారి శ్యామ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయిల్ఫామ్ చెట్లు నాటుట, వాటి వల్ల వచ్చే లాభాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిందు, పంచాయతీ కార్యదర్శి సమ్రీన్, ఐకేపీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిన్నింగ్ మిల్లులను ప్రారంభించిన ఎంపీపీ

బోథ్, ప్రభాతవార్త:
మండలంలోని శుక్రవారం స్వప్న జిన్నింగ్ సాయి బాబా జిన్నింగ్ మిల్లును శుక్రవారం ఎంపీపీ తుల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతులు సంవత్సరమంతా కష్టపడి పండించిన పంటను అమ్మకానికి తీసుకొచ్చి నాణ్యతతో కూడిన తూనికతో అమ్ముకోవాలని తెలిపారు. అలాగేమిల్లులో కూడా ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా రైతులకు సహకరించాలని కోరారు. శుక్రవారం రోజు నుంచి పత్తి ధర రూ.8811 మొదలైందన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, ఎస్సై రవీందర్ రైతులు పాల్గొన్నారు.



## బీసీ హాస్టల్ నూతన భవనం నిర్మించాలి

బోథ్, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ భవనం శిథిలావస్థలో ఉందని వెంటనే నూతన భవనం నిర్మించాలని కోరుతూ టీజీవీపీ ఆధ్వర్యంలో తహసీల్దార్



కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. పురాతన భవనం కావడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం స్పందించి బీసీ హాస్టల్ నూతన భవనం నిర్మించాలని భవన నిర్మాణం ఏర్పాటయితే బీసీ విద్యార్థులకు న్యాయం జరుగుతుందని తెలంగాణ విద్యార్థి పరిషత్ కోరుతుందన్నారు. ఈకార్యక్రమంలో బోథ్ పట్టణ, కళాశాల అధ్యక్షులు మాల్కోటి శివరాజ్, ఉపాధ్యక్షులు బొగ సంజన, రుచిత బొంపాల, కళ్యాణి కొండ్లెపు రాజు, హాస్టల్ ఇన్చార్జి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల అభ్యున్నతి విద్యతోనే సాధ్యం

### -ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:
మైనార్టీల అభ్యున్నతి విద్యతోనే సాధ్యమని సీఎం కేసీఆర్ ఆలోచన నుండి దేశంలో ఎక్కడ లేని గురుకులాలను కేవలం తెలంగాణలో మాత్రమే




స్థాపించుకోవడం జరిగిదందని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. శుక్రవారం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో చేపడుతున్న నేషనల్ ఎడ్యుకేషన్ డేను పురస్కరించుకొని బంగారిగూడలోని మైనార్టీ గర్ల్స్ హాస్టల్లో నిర్వహించిన మైనార్టీ వెల్ఫేర్ డే సెలబ్రేషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగు రామన్న పాల్గొని మాట్లాడారు. మైనార్టీల మనుగడలో మార్పు దిశగా సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించి మైనార్టీ గురుకులాలను మొట్ట మొదటిసారి తెలంగాణలో ఏర్పాటు చేసిన మైనార్టీలలో విద్యా విధానానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. నేడు బంగారుగూడలో ఏర్పాటు చేసిన మైనార్టీ గురుకులం మంచి సత్ఫలితాలను సాధిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ జహీర్ రంజాని, సాజిదోద్దీన్, ఉజర్సబ్, పట్టణ కార్యదర్శి అష్రాఫ్ , సమీర్ ఉల్లా, షేక్ సలీం, ఏజాజ్, రజని, పల్లవి, స్వరూపారాణి పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి

### -మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. భారత దేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం అమన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నర్సింగ్ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు షాయద్ తవ్వకాల్తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక చిలుకూరి లక్ష్మీనగర్ ఉర్దూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. అంతకు ముందు కార్యక్రమ అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్య క్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ఫాత్ఖాన్, పరమేశ్వర్, పాల్గొన్నారు.




# ఆదిలాబాద్ వార్త

## మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ను కలిసిన మండల నాయకులు

సిరికొండ, ప్రభాతవార్త:
హైదరాబాద్లో ఓఎస్డీ హెల్త్ టూ చీఫ్ మినిస్టర్ డాక్టర్ గంగాధర్



తాడూరి, మహిళ శిశు సంక్షేమ శాఖ కమిషనర్ దివ్యదేవరాజ్ను శుక్రవారం సిరికొండ మండల బీజేపీ నాయకులు కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో పీహెచ్సీ ఆస్పత్రి మంజూరు చేయాలని డాక్టర్ గంగాధర్కు విన్నవించారు. అలాగే అంగన్వాడీ భవన కేంద్రాలు లేని గ్రామాలకు అంగన్వాడీ భవన కేంద్రాలు నిర్మించాలని దివ్యదేవరాజన్కు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ కుమ్ర చంద్రకళ, రఘురాం, బీజేపీ మండల అధ్యక్షుడు బోయిన్వాడ్ అమోల్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సిడాం భీంరావు పాల్గొన్నారు.

## ఘనంగా విఠలేశ్వర రుక్మాబాయి కల్యాణం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:
తలమడుగు మండలంలోని అర్లి(కె) గ్రామంలో శుక్రవారం విట్టల



రుకుంబాయి కల్యాణం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విఠలేశ్వర రుక్మాబాయి ఆలయంలో 11 రోజులు పాటు ఉదయం 5గంటల నుంచి 6గంటల వరకు నిర్వహించారు. చివరి రోజు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నారు కిష్టన్న, ఎంపీటీసీ సుష్మిత రమేశ్రెడ్డి, సురేందర్రెడ్డి, బొండ్ల వెంకటస్వామి, సత్యనారాయణ, నిమ్మల అశోక్, కాళ్ల రాజు, మైస సురేష్, బుచ్చన్న, ఆనంద్, ప్రశాంత్, భీమారెడ్డి, ప్రమోద్, వినోద్, నారాయణ పాల్గొన్నారు.

## ఫొటో ఎక్స్పో పోస్టర్ విడుదల

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** ఈనెల 18,19,20 తేదీల్లో హైదరాబాద్లో జరిగే ఫొటో ఎక్స్పోని విజయవంతం చేయాలని తలమడుగు మండల ఫొటోగ్రాఫర్ అధ్యక్షుడు గడ్డం ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం తలమడుగు పోలీసు స్టేషన్లో తలమడుగు ఎస్సై ప్రవళిక చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కంది విగ్నేష్, అధ్యక్షుడు గడ్డం ప్రవీణ్కుమార్, ప్రధాన కార్యదర్శి సాకిపెల్లి రాజు, సభ్యులు, సాయినాథ్, పాషా, అశోక్, నగేష్ రవి, రవి, అరవింద్, రవీందర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# ఇండ్ల స్థలాలు ఎప్పుడు చూపిస్తరు..!

## - పదేళ్లుగా అద్దె ఇండ్లలోనే ఉంటున్నాం...

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

పదేళ్లుగా అద్దె ఇండ్లలో ఉంటూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని, ఇండ్ల స్థలాలు ఎప్పుడు చూపిస్తరంటూ బాధిత లబ్ధిదారులు ఆందోళనకు దిగారు. శుక్రవారం భైంసా బస్టాండ్ ముందు జనసేన ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు మహేష్‌బాబు ఆధ్వర్యంలో లబ్ధిదారులు రాస్తారోకో చేశారు. దశాబ్దకాలం క్రితం సర్వేనెంబట్ 118లో 60 మందికి ఇండ్ల స్థలాలకు సంబంధించిన పట్టా పత్రాలు ఇచ్చారన్నారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా పట్టాలకు సంబంధించి సరిహద్దులు గుర్తించి అప్పగించలేదన్నారు .చెప్పులరిగేలా సర్కారు ఆఫీసుల చుట్టూ తిరిగినా ఆఫీసర్లు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు చెందిన తామంతా సొంత ఇండ్లులేక అద్దె ఇండ్లలో ఉంటున్నామని, రెక్కాడితే డొక్కాడని పరిస్థితి తమదన్నారు. ఇప్పటికే పెరిగిన ధరలతో ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుమారు గంట పాటు జరిగిన రాస్తారోకోతో ఇరువైపుల వాహనాలు ఎక్కడికక్కడే ఆగి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులను సముదాయించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ వినకపోవడంతో ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఇందులో బాధితులు రాణి, కమల, గౌరీ, ముత్యం, గణేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

మార్నింగ్ వాక్ కోసం వెళ్లిన మహిళ రెండు నిమిషాల్లోనే రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందింది. ఈ సంఘటన నిర్మల్ పట్టణంలోని మంజులాపూర్‌లో జరిగింది. ప్రభుత్వ ఉపాధ్యాయుడు మంచాల నర్సయ్య సతీమణి మంచాల లావణ్య అలియాస్ లక్ష్మి(36) తన ఆడపడుచులతో కలిసి శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్‌కు వెళ్లింది. జాతీయ రహదారిపై నిర్మల్ వైపు వస్తుండగా భైంసా వైపు నఉంచి వేగంగా వస్తున్న టవేరా వాహనం ఆమెను వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా ఆమె మృతిచెందింది. పోస్టుమార్టం కోసం లావణ్య మృతదేహాన్ని నిర్మల్ జిల్లా కేంద్ర దవాఖానాకు తరలించారు. రెండు నిమిషాల వ్యవధిలోనే లావణ్య రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం స్థానికులను తీవ్రంగా కలిచివేసింది. మంజులాపూర్‌లో అందరితో సన్నిహితంగా ఉండే నర్సయ్య కుటుంబం ఈ దుర్ఘటనతో శోకసంద్రంలో మునిగిపోయింది. మృతురాలికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కుటుంబ సభ్యుల రోదనతో మంజులాపూర్‌లో విషాద ఛాయలు నెలకొన్నాయి.



# మంజులాపూర్‌లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

నిర్మల్ పట్టణం మంజులాపూర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎంపిపి రామేశ్వర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ అంపోలి కృష్ణ ప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించిందని, కావున ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ మాజీ చైర్మెన్ రామ్‌కిషన్‌రెడ్డి, కౌన్సిలర్ రూప చిన్నయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మెన్ సాద విజయ్, డైరెక్టర్లు రాజేష్, లింగారెడ్డి, రమేష్, విడిసి సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నర్సాపూర్(జి), ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని స్థానిక పెద్ద హనుమాన్ మందిర ఆవరణలో శుక్రవారం డీసీఎంఎస్ ఆధ్వర్యంలో జడ్పిటిసి రామయ్య వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే వరిధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంరెడ్డి, రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ గోపిడి గంగారెడ్డి, రైబస సభ్యులు రమేష్, ఎఎంసి డైరెక్టర్ గంగారాం, ఎంపిటిసి మల్లేష్, పిఏసిఎస్ డైరెక్టర్ మహేష్, నిర్వాహకులు రమేష్‌రెడ్డి, నాయకులు ఇందక్రరణ్‌రెడ్డి, రాజు, సాగర్ రైతులు పాల్గొన్నారు.



# ప్రధాని ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించి విజయవంతం చేయండి

నిర్మల్, ప్రభాతవార్త :

నేడు భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తెలంగాణ పర్యటనలో భాగంగా రామగుండం ఎరువుల కర్మాగారాన్ని జాతికి అంకితం చేస్తున్న సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్కె ఫంక్షన్‌హాల్‌లో మధ్యాహ్నం ప్రధానమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలోని రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రధాన మంత్రి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించి విజయవంతం చేయాలని జిల్లా బిజెపి ఇంచార్జి మ్యాన మహేష్ పత్రికా విలేకర్ల సమావేశంలో కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, సామ రాజేశ్వర్ రెడ్డి, నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అలివేలు మంగ, జిల్లా కార్యదర్శి కొరిపెల్లి శ్రావణ్‌రెడ్డి, నాయుడు మురళీధర్ పాల్గొన్నారు.



## నిర్మల్ వార్త

# దొంగతనం కేసులో మరో ఇద్దరికి రిమాండ్

సారంగాపూర్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం బీరవెల్లి గ్రామంలోని రైతు సేవ పరస్పర సహకార పొదుపు పరపతి సంఘంలో దొంగతనం జరిగిన విషయం తెలిసిందే. దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు ఇంతకుముందు మహారాష్ట్రకఉ చెందిన దేగురు దొంగలను రిమాండ్‌కు తరలించగా పరారీలో ఉన్న మరో ఇద్దరిని శుక్రవారం రోజున పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం డీఎస్పీ జీవన్‌రెడ్డి పత్రికా విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. దొంగతనం ఘటనలో పరారీలో ఉన్న ఎ6, ఎ7 నింధితులు హనుమంతు దివాకర్, వడ్డెర శ్రీనులను నిర్మల్ గ్రామీణ సీఐ వెంకటేష్, సారంగాపూర్ ఎస్సై కృష్ణ రెడ్డిలు చాకచక్యంగా వ్యవహరించి పట్టుకోవడం జరిగిందన్నారు. నింధితుల నుంచి మొత్తం 7,90,000 రూపాయలను స్వాధీనం చేసుకోగా, దీంట్లో 6,10,150 రూపాయలను రికవరీ చేయడం జరిగిందని డిఎస్పీ తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి నింధితులను పట్టుకున్న సిఐ, ఎస్సై, పోలీసు సిబ్బందినఇ డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.




# కలెక్టరేట్ ఎదుట ఎల్ఐసీ ఏజెంట్ల ధర్నా

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

ఎల్ఐసీ ఏజెంట్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ






నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారతీయ జీవిత భీమా ఏజెంట్ల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జి.నారాయణ మాట్లాడుతూ పాలసీదారులు చెల్లించే ప్రీమియంపై జీఎస్టీని తొలగించాలని, పాలసీదారులకు బోనస్ పెంచాలని, ఎల్ఐసీ ఏజెంట్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ పెంచాలని డిమాండ్ చేశారు.

# ఆన్‌లైన్ కాని పోడు ఐతుల సమస్యల పరిష్కారానికి కృషి

... ఎమ్మెల్యే ఆత్రం సక్కు

జైనూర్,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం పోడు రైతులకు హక్కు పత్రాలు అందించేందుకు కృషిచేస్తుందని, ఆయా కారణాల వల్ల ఆన్‌లైన్ కానీ రైతుల సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ





కార్యాలయానికి జంగాం గ్రామ పంచాయతీ పరిధిలోని ఆయా గ్రామాల రైతులు ఎమ్మెల్యేను కలిసి సమస్య విన్నవించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు ఫారాలు సకాలంలోనే అందించామని అని ఆన్‌లైన్ చేయలేదని, దీంతో తమ పోడు భూముల సర్వే జరుగక నష్టపోయే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సదరు కార్యదర్శికి అడిగితే తమ గ్రామ పంచాయతీ పెద్దదని, ఆన్‌లైన్ చేయుటకు సమయం దొరకలేదని బదులు చెప్తున్నట్లు ఆరోపించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యానికి సుమారు 300 మంది రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం ముందు ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన దండారి నిధుల చెక్కును ఎమ్మెల్యే పంపిణి చేశారు.

### భారత రత్న అబుల్‌కలాం ఆజాద్‌కు ఘన నివాళి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియన్ కళాశాలలో నిర్వహించిన భారత రత్న, దేశ స్వాతంత్ర్య సమరయోధుడు అబుల్‌కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్య దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఘన నివాళి అర్పించారు. మహానీయుడి ఆశయాల సాధ నకు ప్రతీ ఒక్కరు కృషిచేసి ఉన్నత చదువులు చదవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, రాష్ట్ర హజ్ కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల, మార్కెట్ కమిటి చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్, మండల కోఆప్షన్ సభ్యుడు ఫెరోజ్‌ఖాన్, సర్పంచ్ లు పార్వతి లక్ష్మణ్, మడావి భీంరావు, కనక ప్రతిభ, గోవింద్‌రావు, దూరిబాయి, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఆత్రం శంకర్, నాయకులు మెస్రం అంబాజిరావు, ధరం సింగ్, షేక్ అబ్బు, కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, జంగాం రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

తిర్యాని,ప్రభాతవార్త; తిర్యాని మండల టిఎస్ టియుటిఎఫ్ మండల కార్య వర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శాంతి కుమారి పేర్కొన్నారు. మండల టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షురాలిగా సునీత, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలిగా శారద, కోశాధికారిగా వెంకటేశ్, కార్యదర్శులుగా మంజుల, రిజ్వా నా, మాధురి, తదితరులను ఎన్నుకున్నట్లు ఆమే తెలిపారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ



విచారణ పరిరక్షణ ధ్యేయంగా రాష్ట్రంలో పోరాటంలో అగ్ర గామిగా సంఘం గా ఉన్న టిఎస్ యుటిఎఫ్‌ను ఉపా ధ్యాయులు ఆద రిస్తూ సంఘ బలో పేతానికి కృషి చేస్తు న్నారని తెలిపారు. బదిలీలు, పదోన్నతులు లేక పర్యావేక్షణ లేక విద్యా వ్యవస్థ కుంటు పడుతుందన్నారు. 317జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు వెంటేనే న్యాయం చేయాలని ఆమే కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో వెంటనే ఎఎన్ఎం లను నియ మించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి సోయం ఇందురావు, జిల్లా ఉపాధ్యక్షులు హేమంత్ షిండే, పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో మెరుగైన ఆరోగ్యం

... సీడీపిఓ సురేఖ

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త : చిరుధాన్యాలతో తినుబంబారాలు తయారు చేయడం ఎంతో మంచిదని, చిరుధాన్యాలతో మెరుగైన ఆరోగ్యమంతో ఉండవచ్చని సీడీపీఓ సురేఖ అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలంలోని నాగంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రం గజ్జిగూడలో సీడీపీఓ సురేఖ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ ఆరోగ్య సమాజ నిర్మాణంలో ఆహారంలో భాగంగా చిరుధాన్యాలు రాగులు, సజ్జలు, కొర్రలు, సామలు, అరిగేలు, ఉదలు, జొన్నలు, మొదలైన వాటిలో పోషకాలు, వాటిలో ఉండే మిటమిన్ల గురించి క్లుప్తంగా వివరించారు. చిరున్యాలతో పెసరట్టు, కొర్రల దోశలు, సామల పొంగడాలు, కొర్రల ఇడ్లీ, రాగిజావ, కొర్రల కిచిడి, టమాటా భాత్, కొర్రలతో మొదలైన ఆహార పదార్థాలు గ్రామంలోని తల్లులకు వండేవిధానం తెలియజేశారు. ముఖ్యంగా గర్భిణిలు మొలకెత్తిన విత్తనాలతో మంచి



పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే పిండి, ఇతర పదార్థాలు పిల్లలకు సక్రమంగా అందించాలని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు విధి నిర్వహనలో నిర్లక్ష్యం చేయకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు రేఖ, సరస్వతి, త్రివేణి, అరుణ, ఎంపీటిసి జమున మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏటుకూరి శ్రీనివాస్‌రావు, సునిత, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూనియన్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా ఫౌండేషన్ డే

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ డేను శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 104వ ఫౌండేషన్ డేను పురస్కరించుకుని కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ కోసిని-చింతగూడ బ్రాంచ్‌లో బ్యాంకు సిబ్బంది కేక్‌కట్ చేసి ఫౌండేషన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బ్యాంక్‌కు వచ్చిన ఖాతాదాలందరికి కేక్, చాక్లేట్‌లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ప్రశాంత్ మన్వార్, అసిస్టెంట్‌మేనేజర్ రాజశేఖర్, క్యాషియర్‌లు లవన్‌కుమార్, చంద్రమోమన్‌రావు, బ్యాంకు సిబ్బంది దేవమ్మ పాల్గొన్నారు.



## ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

... జిల్లా వైద్యాధికారి ప్రభాకర్‌రెడ్డి

జైనూర్,ప్రభాతవార్త : ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జిల్లా వైద్యాధికారి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని భూసిమెట్ట గురుకుల పాఠశాలలో ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. రోగాలపై, రోగాల వ్యాప్తిపై అవగాహన కల్పించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి సంబంధించిన రికార్డులు పరిశీలించారు. రోగులకు స్థానికంగా ఉండి వైద్యం అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంలో అడిషనల్ డీఎంహెచ్‌లో సుధాకర్ నాయక్, వైద్యులు, నాగేంద్ర, అశోక్, హెచ్‌ఎస్ రమేష్, వైద్య సిబ్బంది ఉన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్



వార్త

## ఓపేన్ టెన్త్,ఇంటర్ ప్రవేశాలకు గడువు పొడిగింపు

తిర్యాని,ప్రభాతవార్త; ఓపేన్ టెన్త్,ఇంటర్ ప్రవేశాలకు ఇచ్చిన ప్రత్యేక గడువును టాస్ బోర్డు పొడిగించినట్లు తిర్యాని ఓపేన్ టెన్త్,ఇంటర్ అధ్యాయన కేంద్రం కోఆర్డినేటర్ సెడ్మకి రాము పేర్కొన్నారు. నిర్ణిత అపరాధ రుసుముతో ఈ నెల 21వరకు గడువును పొడగించినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రత్యేక అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అభ్యర్థులకు ఎమైనా సందేహాలు ఉంటే 9440033262 నంబరుకు కాల్ చేసి నివృత్తి చేసుకోవాలని ఆయన తెలిపారు.

## మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

... జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త :



మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బజార్‌వాడీలో గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా మహిళా సంఘాల ఆధ్వర్యంలో రూ. 20లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సూపర్ మార్కెట్‌ను జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాలు ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బల పడాలని అన్నారు. ఈ వ్యాపారం ద్వారా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఉత్పత్తి చేస్తున్న వస్తువులు ప్రజలకు తక్కువ ధరలకు అందించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సూపర్ మార్కెట్ మరింత మందికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో తయారు చేస్తున్న స్వగృహ ఫూట్స్‌ను ఈ సూపర్ మార్కెట్ ద్వారా ప్రజలకు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ సురేందర్, ఏపీడీ శ్రీనివాస్, డీపీఓ రామకృష్ణ, మహిళాల ప్రతినిధులు, సంబంధితశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆదివాసీ సంప్రదాయాల పరిరక్షణకు రాయిసెంటర్‌లు పాటుపడాలి

కెరమెరి,ప్రభాతవార్త : ఆదివాసీ సంస్కృతి, సంప్ర దాయల పరిరక్షణకు రాయి సెంటర్‌లు పాటు పడాలని ఎంపీపీ పెందోర్ మోతీరాం, రాయి సెంటర్ జిల్లా సార్మేడి కోవ దేవ్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఝరి రాయి సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామంలో కట్టుబాట్లు ఆచారాలను కొనసాగిస్తూ, దుబార ఖర్చులు చేయకుండా వేయాలని తెలిపారు పల్లెల్లో జరిగే చిన్నచిన్న తగాదాలకు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లకుండా రాయిసెంటర్‌లోనే సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా పిల్లల చదువులపై ఎక్కువ దృష్టిసారించాలని, మారుతున్న పోటీ యుంగంలో రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు పాటు పడాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు కుమ్రం నాణేశ్వర్, సోము, ఆదివాసి నాయకులు ఆత్రం లక్ష్మన్‌జావు, రాయిసిడాం జంగు, కుర్సేంగా చందురావ్, ధర్ము, మడావి రఘునాథ్, పెందోర్ జల్పత్‌రావ్, కుడ్మెత సోము, అమృత్‌రావు, బారిక్‌రావు, యాదోరావ్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మౌలానా అబుల్‌కలాం
# ఆజాద్ జన్మదిన వేడుకలు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :





కాగజ్ నగర్ మండలం లోని బలగలలోని బాయ్స్ వన్ మైనార్టీ రెసిడెన్షియల్, కళాశాలలో, గన్నారం బాయ్స్ 2 మైనార్టీ రెసిడెన్షియల్, జూనియర్ కళాశాలలో శుక్రవారం స్వాతంత్ర సమర యోదుడు, భారతర్న అవార్డు గ్రహీత, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకల సందర్భంగా జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాయ్స్ వన్‌లో జిల్లా ఆర్ఎల్‌సీ శ్రీధర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య ఉద్యమంలో తనదైన పాత్ర పోషించారని, స్వాతంత్ర్య అనంతరం దేశ విద్యాశాఖ మంత్రిగా 11 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించారిన, స్వయంగా అరబిక్,ఇంగ్లీష్, ఉర్దూ, బెంగాళి, పర్షియన్ భాషలలో ప్రావీణ్యుడై దేశంలో విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి అభివృద్ధికి పాటుపడ్డారని తెలిపారు. ఆజాద్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం భారతరత్న బిరుదుతో సత్కరించిందని, ఆయాద్ ఆశయాలను సాధించే దిశగా ప్రతీ ఒక్కరు కృషిచేయాలని తెలిపారు. గన్నారం బాయ్స్ 2లో మైనార్టీ రెసిడెన్షియల్ జూనియన్ కళాశాలలో ప్రిన్సిపల్ జబ్బర్‌తో పాటు మైనార్టీ నాయకులు మౌలానా అబుల్‌కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అబ్దుల్ సుభాన్, హబీబ్, సయ్యద్ హాజి, నజీర్‌అలీ, వసీం అహ్మద్, ఎంఐఎం నాయకులు ముబిన్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మౌలానా అబుల్‌కలాం
# ఆజాద్ సేవలు చిరస్మరణీయం

.. జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

ఆసిఫాబాద్,ప్రభాతవార్త :



భారతదేశ మొట్ట మొదటి విద్యుత్‌శాఖ మంత్రిగా విశేషకృషిసిన మౌలాన అబుల్‌కలాం అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మౌనార్టీ పాఠశాలలో నిర్వహించిన జాతీయ విద్య దినోత్సవ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహ్మద్ రబ్బానితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అబుల్‌కలాం ఆజాద్ స్వాతంత్ర్య ఉద్యమంలో తనదైన పాత్ర పోషించారని, స్వాతంత్ర్య అనంతరం దేశ విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్ళ విశిష్ట సేవలు అందించారని అతను స్వయంగా అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, బెంగాళి, పర్శిన్‌భాషల్లో ప్రావిణ్యుడై దేశ విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి వాటి అభివృద్ధి పాటుపడ్డారని గుర్తుచేశారు. ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం భారతరత్న బిరుదుతో సత్కరించిందని తెలిపారు. ఆయన ఆశయాలను సాధించే దిశగా ప్రతీ ఒక్కరు కృషిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎల్‌సీ శ్రీధర్, మైనార్టీ నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ల నైపుణ్యాన్ని పెంచడం కోసం ఫోటో ఎగ్జిబిషన్‌లు ఎంతో దోహదపడతాయి

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కుమ్రం భీం జిల్లా కాగజ్‌నగర్ ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ లక్ష్మి కలర్ ల్యాబ్‌లో జరిగింది. ఈనెల 18,19,20వ తేదీలలో హైదరాబాద్ కన్వెన్షన్ హాల్‌లో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్పోకు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఫోటోగ్రాఫర్ల నైపుణ్యాన్ని పెంచడం కోసం ఫోటో ఎక్స్పోలు అవసరమని అన్నారు. ఎక్స్పోలో నూతన టెక్నాలజీ గురించి తెలుసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫోటో గ్రాఫర్స్ ఉపాధ్యాక్షులు వడ్ల కొండ కనకయ్య గౌడ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నల్ల సతీష్‌కుమార్, ఉపాధ్యాక్షులు బద్రి సతీష్, ఆర్గనైజేషన్ సెక్రటరి సత్యం, కాగజ్‌నగర్ ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ పాల్గొన్నారు.

# నేడు జాతీయ లోక్‌అదాలత్

ఆసిఫాబాద్,ప్రభాతవార్త :

జాతీయ లోక్ అదాలత్‌ను ఈనెల 12న నిర్వహిస్తున్నట్లు ఆసిఫాబాద్ మండల న్యాయ సేవా కమిటి ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో కక్షిదారులు రాజీపడి తమకు కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీ పడిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ప్రీ లిటికేషన్ కేసులు, బ్యాంకు, ఎలక్ట్రిసిటి, భూతగాదాల కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, ఇతర రాజీ పడాల్సిన కేసుల పరిష్కారం కోసం కోర్టులో హాజరుకోవాలని తెలిపారు.

## ఈనెల 18న మండల
# సర్వసభ్య సమావేశం

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

మండల సర్వసభ్య సమావేశంను ఈనెల 18న నిర్వహిస్తున్నట్లు ఆసిఫాబాద్ ఎంపీడీఓ శశికళ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే ఈ సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ నివేదికలతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

## మున్సిపల్ ఉద్యోగ, కార్మిక 4వ రాష్ట్ర
# మహాసభ పోస్టర్ల విడుదల

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :



తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో హన్మకొండలో ఈనెల 18,19వ తేదీలలో జరిగే మున్సిపల్ ఉద్యోగ, కార్మిక 4వ రాష్ట్ర మహాసభ పోస్టర్లను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు ముంజం ఆనంద్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని, దళిత బంధు అందించాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాసభలను కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు సంజీవ్, శంకర్, మల్లేష్, పి.రమేష్, శంకరమ్మ, మహేందర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

# షీటీం సేవలపై అవగాహన

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :




మహిళలు షీటీం సేవలపై విద్యార్థులు, మహిళలు అవగాహన కల్గి ఉండాలలని షీటీం ఏఆర్ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్‌సి బాలికల హాస్టల్ విద్యార్థులకు షీటీం సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు, మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం. 9346987215 కాల్ చేయాలన్నారు. షీటీం క్యూర్‌కోడ్, ఫోన్ హరాస్మెంట్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలను అరికట్టడం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఈవిటీజింగ్‌కు పాల్పడే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుల్‌లు సునిత, రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ఈఓకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్

బాసర,ప్రభాతవార్త :



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ కార్యనిర్వహణాధికారిగా నూతన బాధ్యతలు చేపట్టిన విజయ రామారావును శుక్రవారం స్థానిక సర్పంచ్ డి.లక్ష్మణ్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈఓను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయాలన్ని మరిత అభివృద్ధి పరిచే విధంగా కృషిచేయాలని కోరారు. వీరి వెంట బాసర మండల టీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు జిడ్డు మల్లయ్య యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ ప్యాట్ల రమేష్ రావు, శ్యామ్ పటేల్, గంగాధర్, తదిరతులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు యువకుడి యత్నం

బాసర ,ప్రభాతవార్త :



ఇంట్లో గొడవల కారణంగా ఇంటి నుండి వెళ్లిపోయి శుక్రవారం ఉదయం నుండి బాసర గోదావరి నది వద్ద అనుమానంగా తిరుగుతూ గోదావరి నదిలో బ్రిడ్జిపై నుండి దూకుదామని ప్రయత్నించిన మహారాష్ట్రలోని ధర్మాబాద్ మండలం నాయగావ్ గ్రామానికి చెందిన యువకుడు సోమనాథ్ (25)ను స్థానిక అటవీశాఖ చెక్‌పోస్టు తాత్కాలిక వాచర్ షేక్ సద్దాం గమనించి కాపాడారు.

# అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్

**- అతి తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి సాధించాం**
**- బిజెపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి శూన్యం**
**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**గొల్లపల్లి,ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు , శంకుస్థాపన చేసి రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంభించారు. శుక్రవారం వెనుగుమట్ల గ్రామంలో దాదాపు 4 కోట్ల 25 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, వైకుంఠదామం, కుల సంఘాల భవనాలు, బ్రిడ్జీలను ప్రారంభించి శంకుస్థాపన చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నూతనంగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమ నాయకుడు సిఎం కెసిఆర్ నాయకత్వంలో తక్కువ సమయంలోనే అధిక అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచామని మంత్రి తెలిపారు. కాళేశ్వరం భారీ నీటి పారుదల ప్రాజెక్టు పూర్తి చేసుకొని 39 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని,అతి తక్కువ సమయంలో భారీ నీటిపారుదల ప్రాజెక్టు పూర్తిచేసిన రాష్ట్రం కేవలం తెలంగాణ మాత్రమేనని మంత్రి అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాలను అభివృద్ధి బాటలో ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి గ్రామంలో డంపింగ్‌యార్డ్, ట్రాక్టర్, స్మశాన వాటిక, పల్లె ప్రగతి వనం ఏర్పాటు చేశామని అన్నారు.దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో గ్రామాల్లో అభివృద్ధి జరగడం లేదని ఆయన స్పష్టం చేశారు.హరితహారం కార్యక్రమంలో ప్రతి సంవత్సరం గ్రామాల్లో వేల మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నామని తెలిపారు. వైద్యరంగంలో అభివృద్ధి సాధించామని,ప్రతి జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి జిల్లాలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆసరా పించన్లు రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి,వంటి సంక్షేమ పథకాలను సిఎం కెసిఆర్ అమలు చేస్తున్నారని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి శంకరయ్య, జెడ్పిటిసి జలేంధర్, వైస్ ఎంపిపి ఆవుల సత్యం, ఎఎంసి మార్కెట్ చైర్మన్ హనుమండ్లు, వైస్ చైర్మన్ లింగారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్యాక్స్ చైర్మన్ రాజసుమన్‌రావు, వెంకటమాధవరావు, టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సీవోఈని సందర్శించిన ఓఎస్డీ



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** స్వచ్ఛ గురుకుల్ పోటీల్లో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో అల్గునూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రం (సీఈవో) నిలిచింది. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో ప్రథమ స్థానం సాధించడంతో సీవోఈని గిరిజన సంక్షేమ శాఖ ఓఎస్డి శ్రీనివాస్ కుమార్ శుక్రవారం సందర్శించారు. పాఠశాలలో సౌకర్యాలు, పరిశుభ్రత, స్వచ్ఛతను పరిశీలించారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన పాఠశాలలను సందర్శించి నివేదికను స్వచ్ఛ గురుకుల అధికారులకు అందిస్తామని తెలిపారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ దేవేందర్ రెడ్డి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన ఒక్క మాటైనా నిలబెట్టుకున్నాడా

**- రాజశేఖర్ రెడ్డి బిడ్డగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా**
**- వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల**



**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన ఒక్క మాటైనా నిలబెట్టుకున్నాడా అని వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ప్రశ్నించారు. 2016వ రోజు ప్రజా ప్రస్థానం పాదయాత్ర శుక్రవారం ఉదయం ప్రారంభమై మంథని నియోజక వర్గంలో కమాన్‌పూర్ మండలంలో గల పెంచికల్ పేటకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదం చేస్తూ, పలకరిస్తూ, అభిమానులతో ఫొటోలు, సెల్ఫీలు దిగుతూ వారితో కరచాలనం చేస్తూ పాదయాత్రను వైఎస్.షర్మిల కొనసాగించారు. పెంచికల్‌పేట తెలంగాణ విగ్రహం వద్దకు చేరుకొని అక్కడ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో రైతులకు రుణమాఫీ చేయడంతోపాటు ఉచిత విద్యుత్ అందించారని అన్నారు. రైతుల వంట నష్టపోతే నష్టపరిహారం అందించడంతోపాటు విత్తనాలపై, ఎరువులపై, వ్యవసాయ పని ముట్లపై సబ్సిడీ ఉండేదని, ఇప్పుడు ఇవైమాన ఉన్నాయా అని కెసిఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డగా మీ సంక్షేమం, అభివృద్ధి కోసం పాటు పడాలనే తపనతో మీ ముందుకు 301 కిలోమీటర్ల పాదయాత్రముగించుకొని వచా ్చనని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై చూపిన ఆదరాభిమానాలు, ప్రేమను చూపిస్తు ఆశీర్వదించాలని కోరారు.

# బంగారు తెలంగాణను బార్ల రాష్ట్రంగా మార్చారు

మొదటి పేజీ తరువాయి...

అదే విధంగా వైస్ఆర్ రాజశేఖర్ రెడ్డి బిడ్డగా మీ ముందుకు వస్తున్నానని, అవకాశం ఇస్తే వైస్ఎస్ఆర్ పాలన లక్ష్యం ఉచిత వైద్యం, విద్యా, నిత్యవసర సరకుల పంపిణీ వైస్ఎస్ఆర్ పాలనను మీ అరిచేతుల్లో పెడతానని వైఎస్సార్ తెలంగాణ పారీ అధ్యక్షులు వైఎస్ఆర్ షర్మిల హామీ ఇచ్చారు. వివరాలోకి వేళ్ళితే శుక్రవారం వైఎస్ఆర్ షర్మిల చేపట్టిన పాదయాత్ర 3100వందల కిలో మీటర్లు పూర్తి చేసుకొని శుక్రవారం కమాన్‌పూర్ మండలం నుంచి రామగిరి మండలంలోనికి చేరుకుంది. ఈ సందర్భంగా మంథని జేఎన్‌టీయూ కళాశాల వద్ద భారీఎత్తు మహిళలు స్వాగతం పలికారు. అనంతరం సెంటీనరీకాలనీ తెలంగాణ చౌరస్తా వద్ద ప్రజలతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంను సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ (కేసీఆర్) 8ఏళ్లగా పాలింస్తూ తెలంగాణ రాష్ట్రంలోని అన్నిరంగాల్లోని ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రతి హామీ ప్రతి పథకం మోసమేనని షర్మిల ఆరోపించారు. వైస్ఆర్ రాజశేఖర్ రెడ్డి (వైఎస్ఆర్) పాలనలో రామగిరి మండలంకు జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల, హార్టికల్చర్ కాలేజీలు, కెవికె, రోడ్ల అభివృద్ధి తదితర అభివృద్ధి పథకాలు చేశారని అన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలోని ప్రభుత్వ కాలేజీల ఏర్పాటు చేశారని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాజేక్టులను ఒకే వ్యక్తికి కట్టబెట్టి అక్రమంగా దోచుకుంటున్నారని దానికి నిదర్శనమే కాళేశ్వరం ప్రాజేక్టు నిర్మాణమని అన్నారు. కాళేశ్వరం నిర్మాణంలో జరిగిన అవినీతిపై విచారణలు ఎక్కడని అమె ప్రశ్నించారు. రాష్ట్రంలో పంచాయితీల అభివృద్ధికి నిధులు లేకా గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. మిషన్ భగీరథ అంటూ పాత ట్యాకులకు కొత్త కలర్స్ వేశారని, మీషన్ కాకతీయలో కమీషన్లు దోచుకొని మిగులు నిధుల రాష్ట్రంను అప్పుల రాష్ట్రంగా మార్చుతున్నారని ఆరోపించారు. వైఎస్ఆర్ చిన్న కాళేశ్వరంను కట్టి 30వేల ఎకరాలకు నీళ్ళు ఇద్దాంమని వైఎస్ఆర్ కళలు కంటే కేసీఆర్ వచ్చాక లక్ష ఇరువై వేల కోట్ల రూపాయాలతో నిర్మాణమం చేసి మూడు ఏళ్ళలో ఒక ఎకరాకు నీళ్ళు ఇవ్వకుండా ప్రాజేక్టు నాణ్యతతో నిర్మాణ లోపంతో ముంచాడని అన్నారు. రాష్ట్రంలో ప్రశ్నించే పార్టీలే కరువైనవన్నారు. బీఆర్ఎస్ కాదు బందిపోట్ల రాష్ట్ర సమితిగా మార్చిన కేసీఆర్ దేశంను దోచుకోవడంకేనని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడక ముందు సింగరేణి సంస్థ లక్ష పదహారు వేల మంది పర్మినేంట్ కార్మికులున్నారని, రాష్ట్రం ఏర్పాడిన అనంతరం 44వేల మందికి వచ్చిందటే సంస్థ ఏ విధంగా నిర్వీర్యంమౌతుందో కార్మికులు గమనించాలన్నారు. అదే విధంగా రాష్ట్రం ఏర్పాడిన వేంటనే కాంట్రాక్టు కార్మికులను పర్మినేంట్ అని చేప్పిన కేసీఆర్ ఒక్క కాంట్రాక్టు కార్మికున్ని 8ఏళ్ళలో పర్మినేంట్ చేయలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక కార్మికుల సమస్యలను సంక్షేమంను గాలికి వదిలేశారని ఎద్దేవా చేశారు. అదే విధంగా సింగరేణి నిధులను మళ్ళీంస్తూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు వినియోగించుకుంటూ సంస్థ అప్పుల్లో నెటుతున్నారని ఆరోపించారు. కేజీ నుంచి పీజి వరకు ఉచిత విద్యా ఊసేలేదని, ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్సలు పూర్తి స్థాయిలో అందడం లేదని, మహిళలకు ఉచిత రుణాల అడ్రస్ లేదని, నిరుద్యోగ భృతి అతిగతి లేదని, పక్కా ఇండ్ల పథకం పక్కన పెట్టారని, బంగారు తెలంగాణలోని పేద ప్రజలను అన్ని మాయమాటలతో మోసం చేశారని ఆరోపించారు. అదే విధంగా గతంలో వైఎస్ఆర్ పేద ప్రజల సంక్షేమ పాలనను మళ్ళీ పేద ప్రజలకు అందిచడంకు కుటుంబంను వదిలేసి, తన కుటుంబమే తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజలని అందుకే తెలంగాణ రాష్ట్రంలో పాదయాత్ర కార్యక్రమం చేపట్టానని అన్నారు. రాబోయ్యే ఎన్నికల్లో పేద ప్రజలకు న్యాయం చేయాడానికి వస్తున్నాని ఒక అవకాశమిస్తే వైస్ఎస్సా రాజశేఖర్ రెడ్డి పాలనను మీ చేతుల్లో పెడతానని హామీ ఇచ్చారు. ప్రతి నిత్యం ప్రజలకు కొరకు పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షర్మిల వేంట వైస్ఎస్సా తెలంగాణ రాష్ట్ర నాయకులు, పెద్దపల్లి జిల్లా నాయకులున్నారు.



# పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి

**- మురికి కాలువలు శుభ్రంగా ఉండాలి**
**- అవసరం ఉన్నచోట మొక్కలను నాటాలి**
**- పనుల్లో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దు**
**- జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలని రోడ్డు డ్రైనేజిలు ప్రతిరోజు శుభ్రపరచాలని అదనపు కలెక్టర్ మంద మనరంద్ అధికారులను ఆదేశించారు.అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు),శుక్రవారం పట్టణంలోని వార్డు నెం.21,28,37లలో పారిశుద్ధ్య పనులను,ఎఫ్ఎస్‌టిపి,డిఆర్‌సిసి,కంపోస్ట్ యార్డ్,డంప్ యార్డ్,తెలంగాణ క్రీడా ప్రాంగణమును ఆకస్మికంగా పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మంద మకరంద్ పట్టణంలోని అన్ని వార్డులల్లో గృహిణీల వద్ద నుండి తడి,పొడిచెత్త వేరు చేయించి స్వచ్ఛ వాహానములకు అందించేలా వారికి అవగాహన కల్పించి 100% తడి,పొడిచెత్తగా వేరు చేయుటకు,ప్రతిరోజు మురికి కాలువలను పరిశుభ్రపరుస్తూ,బ్లీచింగ్ పౌడర్ చల్లడం,మలాధియన్ స్ప్రే చేయించడం,నీటి నిలువలు వున్న ప్రాంతాలు గుర్తించి అందులో ఆయిల్ బాల్స్ వేయడం,ఫారింగ్ చేయించడం,పట్టణంలో ఉన్న పెద్ద నాలలకు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకొనుటకు,పట్టణంలోని సెప్టిక్ ట్యాంక్‌లను శుభ్రం చేసే వాహనములన్నియు,నర్సింగాపూర్ ఎఫ్ఎస్‌టిపి వద్దకు వచ్చే విధంగా డిస్లెడ్జింగ్ వాహనాల డ్రైవర్లకు అవగాహన కల్పించుటకు పారిశుద్ధ్య సానిటరీ ఇన్స్పెక్టర్,జవాన్లకు ఆదేశాలు జారీ చేశారు.దరూర్ క్యాంపులోని తెలంగాణ క్రీడా ప్రాంగణమునకు సరిహద్దుల వెంబడి మొక్కలు నాటుటకు ఆదేశించారు.వీరి వెంట వార్డు కౌన్సిలర్లు అల్లె గంగాసాగర్,మేక పద్మావతిపవన్,మున్సిపల్ కమిషనర్ జి.గంగాధర్,టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ బి.శ్యాంసుందర్,మున్సిపల్ అస్టింటెంట్ ఇంజనీయర్లు జి.శరణ్‌తేజ,ఎ.అనిల్,మెప్మా ఏఓ శ్రీనివాస్‌గౌడ్, టిఎంసి రజిత,ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, రాము, ఎన్విరాంమెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్,ఎంఐఎస్ ఆపరేటర్ చందు, వార్డు ఆఫీసర్ సతీష్, వర్క్ ఇన్స్పెక్టర్స్ యాదగిరి,వేణు ఉన్నారు.

